
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 10, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## ఉత్తమ ఫలితాలకు ప్రణాళికలు
# సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



*మహబూబాబాద్, ప్రభాతవార్త*

జిల్లాలో పదోవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అధికారులు పక్కా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. జిల్లాలో 204పాఠశాలల నుండి 4224మంది బాలురు, 3967మంది బాలికలు మొత్తంగా 8191మంది

16 పేజీలో

వివరాలు 2 లో..

# గులాబీ నేతల.. గాయబ్



- ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నేతలు మాయం
- ప్రజాక్షేత్రంలో కనిపించని మాజీ ఎమ్మెల్యే
- జిల్లా ఇన్‌చార్జ్‌లు నియోజకవర్గానికే పరిమితం
- జనగామ, ములుగు జిల్లాలకు అధ్యక్షులే లేరు..
- క్యాడర్ అయోమయం
- కిందిస్థాయి నాయకులు ఉక్కిరిబిక్కిరి
- కారు దిగుతూ పక్క పార్టీలోకి వలసల జోరు

*వరంగల్, ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిపాలైన తర్వాత ఆ పార్టీ తరుపున పోటీచేసిన నేతలెవరూ జిల్లాలో కనిపించడం లేదు. కుడి భుజం..ఎడమ భుజం అని చెప్పు కున్న నాయకులు సైతం పార్టీ కార్య కర్తలకు, ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. పదువులు ఉంటేనే జనంలో ఉంటారని అనే ప్రశ్నలు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తలెత్తుతున్నాయి. ఉమ్మడి వరంగల్‌కు బీఆర్ఎస్ కంచుకోటలాగా ఉండేది..ప్రస్తుతం నియోజకవర్గంలోని అధినాయకత్వం లేకపోవడంతో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు పక్క పార్టీలవైపు చూస్తున్నారు.

**కంటికి కనిపించడం లేదు..**

ఎన్నికలప్పుడు, అంతకుముందు హడావిడి చేసిన కొందరు బీఆర్ఎస్ నేతలు కనీసం కనిపించకుండ లేదు. మాజీ ఎమ్మెల్యేలు, మరి కొందరు నేతలు అసలు కంటికి కూడా కనిపించకుండా పోయారు. ఓడిపోయినా జనంలో ఉండాల్సి న నేతలు కాడి ఎత్తేశారు. కనీసం తమ వెంట ఉండి ధైర్యం చెబుతారని చూసిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ నేతలు కనబడుటలేదు.

**జిల్లా ఇన్‌చార్జ్‌లు ఎక్కడ..!**

గతంలో పదవుల్లో ఉండి నిత్యం జనంతో కలసి ఉన్న బీఆర్ఎస్ నేతలు సైలెంట్ కావడమే కాకుండా, ప్రజలకు కనబడకుండా పోవడం

వివరాలు 2 లో..



## తల్లులకు తనివి తీర
# మొక్కులు

- గద్దెల ప్రాంతమే కాకుండా రోడ్ల నిండా భక్తులు
- ఇంకా క్యూలైన్‌ల ద్వారానే గద్దెలకు వెళ్తున్న భక్తులు
- శుక్రవారం ఆడబిడ్డలను పూజలతో మొక్కులు సమర్పణ
- అడవిలో ఎక్కడ చూసినా 10 కిలోమీటర్ల వరకు భక్తులే

*మేడారం, ప్రభాతవార్త :*

తల్లులకు లక్షలాది మంది భక్తులు తనివి తీరా మొక్కులు సమర్పించారు. ఈ రోజు మాత్రమే సమ్మక్క సారలమ్మ దేవతలను శుక్రవారం అయినందున మొక్కులు తీర్చుకున్నారు. గద్దెలపై భక్తులు మొక్కులు సమర్పించే రోజు అయినందున తండోప తండాలుగా చేరు కున్నారు. లక్షలాదిమంది భక్తులు తలపై బంగారం పెట్టుకుని గద్దెలను చుట్టు ముట్టారు. భక్తుల పారవశ్యాన్ని చూసి ఎండోమెంట్ అధికారులు, పూజారులు గేట్లు తెరిచారు. ఆనందంలో మునిగిపోయిన భక్తులు పిల్లాపాపలతో మొక్కుల కింద నిలువెత్తు బంగారాన్ని గద్దెలపై పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహాజాతరకు ఇంకా 11 రోజులే మిగిలింది. జాతర ఇంకా నెల ఉందనగా ముందస్తుగానే భక్తులు తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు. జంపన్నవాగు పుణ్యస్నానాలు చేసిన భక్తులు కాలి నడకన గద్దెలకు చేరుకున్నారు. చిలకలగుట్ట రోడ్డు, జంపన్నవాగు రోడ్డు, రెడ్డిగూడెం,

## నర్సంపేటలో రియల్...
# డమాల్



- చుక్కలంటిన ధరలతో
- బెంబేలెత్తుతున్న కొనుగోలుదారులు
- ఘననీయంగా తగ్గిన రిజిస్ట్రేషన్లు

*నర్సంపేట, ప్రభాతవార్త*

దశాబ్ధ కాలంగా నర్సంపేట పట్టణంలో రియల్ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగి పలువురు రియల్ఎస్టేట్ వ్యాపారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారు. అనూహ్యంగా సంవత్సర కాలం నుంచి

వివరాలు 8 లో..

## ఓరుగల్లు టెక్స్‌టైల్స్‌లో
# అధికారుల మెగా మహిమలు

- మాజీ షాడో ఎమ్మెల్యే చెప్పిందే వేదం
- 'చల్లా' చల్లని చూపులు
- కంపెనీ యజమానుల కర్కషం
- స్థానిక కార్మికులచే వెట్టిచాకిరి
- బీహారి కార్మికులకే ప్రాధాన్యత
- సమగ్ర నివేదికను కోరిన ఎమ్మెల్యే రేవూరి
- అవినీతి అనకొండలు బయటకు వచ్చేనా..?



2 లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఓరుగల్లు మెగా కాకతీయ టెక్స్‌టైల్ పరిశ్రమలో రెవిన్యూ అధికారుల గత టిఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దల చల్లని చూపులతో గతంలో షాడో


# పీవీకి భారతరత్న

- దేశ అత్యున్నత పురస్కారం దక్కిన తొలి తెలుగు తేజం
- ఓరుగల్లు ముద్ద బిడ్డ జిల్లాలో హర్షాతిరేకాలు



*వరంగల్, ప్రభాతవార్త:*

తెలుగు తేజం, మాజీ ప్రధాన మంత్రి దివంగత పీవీ నరసింహా రావుకు భారత్న



2 పేజీలో

# తల్లులకు తనివి తీర మొక్కులు ...!

**మొదటి పేజి తరువాయి :**

ఆర్టీసీ వై.జంక్షన్, పస్ర నుండి నార్లాపురం రోడ్డంతా, చింతల క్రాస్ రోడ్డుంతా భక్తులతో కిటకిట లాడింది.

**-భారికేడ్లతో పోలీసులు బందోబస్తు**

తాడ్వాయి మీదుగా మేడారానికి వాహనాలలో భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం రోజే కాకుండా శుక్రవారం రోజు కూడా







పెద్ద మొత్తంలో తరలి వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన పోలీసు అధికారులు శివరాంసాగర్ చెరువు ఆర్టీసీ వై.జంక్షన్ జంపన్నవాగుకు వెళ్ళే రోడ్డు, చిలకలగుట్ట గుట్ట వైపు రోడ్డు, మేడారంలోని బొడ్రాయి వద్ద భారికేడ్లను నిలుపు దల చేశారు. మండల స్థాయి పోలీసు అధికారులను విధులు నిర్వహించే విధంగా ఏర్పాటు చేశారు. భక్తులకు ఆటంకం లేకుండా వాహనాలను పార్కింగ్ స్థలాలకు పంపించారు. దీంతో భక్తులు కాలినడకన ఆర్టీసీ వై.జంక్షన్ నుండి గద్దెలకు చేరుకునే విధంగా వెసులుబాటును కల్పించారు.

**-నల్లాలు విడిచిన అధికారులు .. దాహం తీర్చుకున్న భక్తులు**

శుక్రవారం రోజు భారీగా భక్తులు తరలి వస్తారని గమనించిన నీటి పారుదల శాఖ అధికారులు నల్లాలను జాతర పరిసర ప్రాంతాలలో విడిచారు. గడిచిన మూడు రోజుల నుండి నల్లాలు రావడంతో భక్తులు ఆ నీటిని తాగి దాహం తీర్చుకుంటున్నారు. వారం రోజుల క్రితం నుండి సాగు నీరు దొరకక పోవడంతో బయట క్యాన్‌లలో కొనుగోలు చేసుకుని వంట వార్పు చేసుకునే వారు. కానీ ఆర్‌డబ్ల్యూఎస్ పనులు పూర్తి అయ్యాయి. దీంతో పాటు మిషన్ భగీరథ పైపులైన్ పనులు కూడా పూర్తి కావడంతో బోర్ల నుండి పైపు లైన్‌ల ద్వారా త్రాగునీటిని సప్లై చేశారు. గద్దెలకు కిలో మీటర్ పొడువునా జాతర పరిసరాల్లో త్రాగునీరు వదలడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. జాతరకు 10



కిలోమీటర్ల పరిసరాల చుట్టుపక్కల ప్రాంతమైన అటవి అంతా భక్తులతో నిండిపోయారు. అడవి అంతా భక్తులతో నిండిపోవడంతో వంట వార్పు చేసుకుని, ఏటపోతులను, కోళ్ళను అడవిలోనే మొక్కుకున్నారు. జాతర సమయంలో భక్తుల రద్దీ బాగా ఉంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన భక్తులు వాహనాలలో వచ్చిన వారంతా అడవిలో నిలుపుకుంటున్నారు.

## 56వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు సూరిపల్లి విద్యార్థులు

*నెక్కొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



గీసుగొండ హైస్కూల్లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖో ఖో క్యాంపులో సూరిపల్లి ఉన్నత పాఠ శాలలోని 9వ తరగతి చదువుతున్న దొమ్మటి అనిత మరియు 8వ తరగతి చదువుతున్న మూడు జానకి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడలు భువనగిరిలో ఫిబ్రవరి 9 తేదీ నుండి 12వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరిలో జరుగుతాయని పీఈటీ కోట రాంబాబు తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన జానకి మరియు అనితను అలాగే వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన కోచ్ కోట రాంబాబుని నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి వనమల్ల రత్నమాల మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ అభినందించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# పీవీకి భారతరత్న

**మొదటి పేజి తరువాయి :**

పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు ప్రధాన మంత్రి మోదీ శుక్రవారం ప్రకటించారు. ఓరుగల్లు ముద్దబిడ్డ, దివంగత పాములపర్తి వెంకటనరసింహరావుకు అత్యున్నత పౌరపురస్కారం లభించడంతో జిల్లా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. దేశ అత్యున్నత పురస్కారం దక్కిన తొలి తెలుగు తేజం వీవీ కావడం గమనార్హం. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవమని సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.

**ఓరుగల్లు వాసి..**

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామలో 1921 జూన్ 28న రుక్మాబాయి, సీతరామరావు దంపతులకు పీవీ జన్మించారు. వరంగల్‌లోనే ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. తరువాత హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామనికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తతు తీసుకున్నారు.

**1957లో అరంగేట్రం**

పీవీ తన రాజకీయ జీవితాన్ని జర్నలిస్టుగా ప్రారంభించి, కాకతీయ పత్రిక నడిపారు. అనంతరం 1957లో మంథని నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎంపికై రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాల్లో చరగని ముద్ర వేశారు. ఆయన గొప్ప రాజనీతజ్ఞుడు, అపరచాణక్యుడు, గొప్ప మేధావి, బహుభాషా కోవిధుడు. అంచెలంచెలుగా ఎదిగి భారతదేశానికి 9వ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పని చేశారు. ప్రధాన మంత్రి పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక తెలుగువాడు. ఇలాంటి వ్యక్తి భారతరత్న రావడం పట్ల రాష్ట్ర, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.

# గులాబీ నేతల గాయబ్..!

**మొదటి పేజి తరువాయి :**

పట్ల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి నియమించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జ్‌లు ఆయా నియోజవర్గాలపై కన్నెత్తి చూడడం లేదు. ఉమ్మడి ఆరు జిల్లాలో ఇద్దరు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ములుగు, జనగామ జిల్లా అధ్యక్షులు మృతి చెందారు. ఈ జిల్లాలో ఇంతవరకు కూడా జిల్లా అధ్యక్షులను నియమించకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ఎన్నికల తర్వాత ఈ జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో స్థానిక కార్యకర్తలు నిత్తెజంలో ఉన్నారు. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత ఆ పార్టీ తరుఫున పోటీచేసిన నేతలలెవరూ కుడా జిల్లాలో కనిపించడం లేదు. దీంతో అయోమయంలో ఉన్న చాలామంది నాయకులు కారు దిగుతూ పక్క పార్టీలోకి వెళ్తున్నారు.

**కంచుకోటగా బీఆర్ఎస్..**

ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా ఉండేది. గత ఎన్నికల్లో ఆ పార్టీ చావు దెబ్బతిన్నది. కేవలం 12 సీట్లగాను రెండు సీట్లు మాత్రమే సాధించింది. ఈ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలు, నేతలు, ప్రజాప్రతినిధులు అందరూ తెగ హడావిడి చేశారు. కానీ ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలా మంది కనిపించడం లేదు. ఓటమి బాధతో కొంతమంది జనానికి దూరంగా ఉంటే.. మరికొంత మంది ఫ్యామిలీ టూర్లు వేస్తున్నారు. ఇంకా కొంత మంది హైదరాబాద్‌కు పరిమితం అవుతున్నారు.

**ఎంపీ ఎన్నికలకైనా వస్తారా.. ?**

ఒడిపోయిన ఎమ్మెల్యేలు చాలా మంది జనానికి, క్యాడర్‌కు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌ను ప్రశ్నిద్దామంటే కొత్త ప్రభుత్వం కొలువుదీరి కొద్దిరోజులే కావడంతో ఏమీ మాట్లాడలేని పరిస్థితి. ఒక వేళ ఇప్పుడే మాట్లాడితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనే భయం వారిలో నెలకొంది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులుగా ఉన్న నేతలు సైతం క్రమంగా జనానికి దూరం అవుతుండడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని చెప్పే నేతలు జనంలో ఉంటూ సమస్యలపై గళమెత్తాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు అయినా నేతలు ప్రజా క్షేత్రంలోకి రావాలని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

# ఓరుగల్లు టెక్స్‌టైల్స్‌లో అధికారుల మెగా మహిమలు

**మొదటి పేజి తరువాయి :**

ఎమ్మెల్యేగా పెత్తనం చెలాయించిన ఓ బిఆర్ఎస్ లీడర్ చెప్పిందే వేదంగా భావించిన రెవిన్యూ అధికారులు భూసేకరణలో భారీ అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు అన్నదాతలు వెలిబుచ్చుతున్నారు. ఓరుగల్లు జిల్లా సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంగెం మండలంలోని పలు గ్రామాల అన్నదాతల నుండి పచ్చని పంట పొలాలను పరిశ్రమల పేరుతో సుమారు 1300 ఎకరాలను సేకరించిన విషయం విధీతమే. కాగా ఇందులో కొంత ప్రభుత్వ అసైన్డ్ భూములు ఉండటం రెవిన్యూ అధికారులకు బిఆర్ఎస్ లీడర్లకు కలిసి వచ్చిందని చెప్పవచ్చు. అన్నదాతలకు ఇచ్చే నష్టపరిహారాన్ని సైతం రెవిన్యూ అధికారులు బిఆర్ఎస్ లీడర్లు పలారంలా పంచుకున్నారన్న విమర్శలు సంగెం మండలంలో వెల్లివిరిసిన విషయం విధీతమే. ఇట్టి స్థలంలో కొన్ని కంపెనీలు పరిశ్రమలు నెలకొల్పగా మరికొన్ని కంపెనీలు ముందుకు రావడం లేదు. భూములు కోల్పోయిన అన్నదాతల కుటుంబంలో ఇంటికో ఉద్యోగం, ఇంటి స్థలంతో పాటు ఇండ్లు కట్టించి ఇస్తామని గత ప్రభుత్వం, అధికారులు అన్నదాతలకు హామి ఇచ్చి విస్మరించారని మండలంలోని అన్నదాతలు విచారం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలకు ఇచ్చే నష్టపరిహారాన్ని పూర్తిగా చెల్లించకపోవడంతో ఇప్పటికే కొంత మంది రైతులు కోర్టును సైతం ఆశ్రయించారు. కాగా అసైన్డ్ భూములను సైతం బిఆర్ఎస్ లీడర్లపైన, రెవిన్యూ అధికారుల పైన పట్టాపాస్‌పుస్తకాలు మంజూరి చేసి తెలంగాణ రైతు పట్టాపాసుపుస్తకాలు మంజూరి చేసి వీఆర్వోల అకౌంట్లలో వేసుకొని రైతులను కాల్లు అరిగేలా తిప్పుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. కాగా కొన్ని కంపెనీల యజమానులు బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులను పనిలో కుదుర్చుకున్నారు. స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో బిఆర్ఎస్ చెప్పిన మాటలు నీటి మూటలైనాయని స్థానిక అన్నదాతల కుటుంబాలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా స్థానిక కార్మికులచే ఎక్కువ పనిగంటలు పనిచేయిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందని కార్మికులకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్న విమర్శలు స్థానిక కార్మికులు లేవనెత్తుతున్నరు. మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అండదండలతో ఓ రెవిన్యూ అధికారి భారీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా ఇటీవలనే కొంత మంది రైతులు స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దృష్టికి ఓరుగల్లు టెక్స్‌టైల్ భూసేకరణలో జరిగిన








అవినీతికి బయటికి తీయాలని విజ్ఞప్తి చేయగా దీనిపై స్పందించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఉన్నతాధికారులను పిలిపించి రివ్యూ నిర్వహించారు. మొత్తం టెక్స్‌టైల్ పూర్తి వివరాలను తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నివేదికలు తయారు చేయడంలో అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈనెల 15లోపు నివేదిక అందించినట్లు ఎమ్మెల్యే రేవూరి ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా భారీ కుంబకోణంపై కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపించాలని అన్నదాతలకు వచ్చే నష్టపరిహారాన్ని ఇప్పించాలని, స్థానిక కార్మికులచే వెట్టి చాకిరి చేయించే కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలని అవినీతి అనకొండలను వెలికి తీయాలని సంగెం మండలంలోని పలు గ్రామాల రైతులు భూములు కోల్పోయిన అన్నదాతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరి ముందు ముందు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# ములుగులో ఘనంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు

**ప్రాంతీయ పశువైద్యశాల అవరణలో కుక్కలకు ఉచితంగా రేబిస్ నిరోధక టీకాలు**

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, బహుమతులు**

**పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించుకోవాలి**

**జిల్లా పశువైద్య,పశ సంవర్థకశాఖ అధికారి డా.విజయ భాస్కర్**



ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : జంతు సంరక్షణ పక్షోత్స వాలు ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా పశువైద్య శాఖ అధికారి డా. కలకోట్ల విజయ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశ వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ములుగు ప్రాంతీయ పశువైద్య శాల అవరణలో జిల్లా లోని 52 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ వేసి అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలోని మల్లంపల్లి గ్రామంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, రేబిస్ వ్యాధి పట్ల వారికి అవగాహన కల్పించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డా. విజయ భాస్కర్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి అనేది భయంకరమైనదని, ఇది రాకుండా కుక్కల యజమానులు టీకాలు వేయిం చాలని తెలిపారు. ఇండ్లల్లో పెంచుకునే ఆవులు, గేదెలు, కుక్కల పట్ల ఎలాగ దయ, జాలీ కలిగి ఉండాలని ఆయన పేర్కొ న్నారు. భయంకర మైన రేబిస్ వ్యాధికి మందులు లేవని, రాకుండా ఉండేందుకు తమ పెంపుడు జంతువులకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఇంట్లో పెంచుకునే పెంపుడు జంతువులను పిల్లలు తాకరాదని, ఒకవేళ వాటిని తాకిన, వాటితో ఆటలాడినా సబ్బుతో చేతులను పరి శుభ్రంగా కడుగుకోవాలని, దీనితో వ్యాధులు సోకకుండా అరికట్టవచ్చునని డా. విజయ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. బి. నర్సింహ, డా. బి. నవత, డా. జె. శ్రీధర్ మరియు సిబ్బంది బి. ప్రసన్న, గోపి, రాము, సుధర్శన తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో మహిళా మృతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ప్రమాదశాత్తు విద్యుత్ ఘాతంతో మహిళా మృతి చెందిన సంఘటన మండలం లోని గోవిందా పూర్ శివారు వేదనగర గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం వేదనగర్ గ్రామానికి చెందిన బైకాని రాజు కవిత(35) దంపతులు వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పంటలకు పిచికారి చేసే చార్జింగ్ పంపు గురువారం రాత్రి తన ఇంట్లోనే చార్జింగ్ పెట్టి శుక్రవారం ఉదయాన్నే చార్జింగ్ వైరును కవిత తీస్తూ ఉండగా ప్రమాదశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతురాలి భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నైనాల నగేష్ పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మరణించిన నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి సుదర్శన్ రెడ్డి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు కోమండ్ల గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో పీఆర్టీయు ఆవిర్భావ వేడుకలు

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయు తోనే సాధ్యం**

**ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్**

**జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి**

ములుగు, ఫిబ్రవరి 9. ప్రభాతవార్త :



పీఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి జన్మదినం పురస్కరించుకొని ములుగు జిల్లా సంఘం అధ్యక్షులు కాసర్ల రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మొదట యాదగిరి చిత్రపటానికి గౌరవ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామల యాదగిరి పనిచేస్తున్న కాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులనే వివక్షను ఎదుర్కొనే వారని అన్నారు. ఒక ఉపాధ్యాయుడి హక్కుల వినియోగం చేసుకోవడం కోసం సంఘటితంగా ఏర్పడిన చేయబడ్డ సంఘమే ఆర్టీయు సంఘమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పోటీకి ఎన్నికైన జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం విద్యార్థి అక్షిత

వెంకటాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ములుగు జిల్లా వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి బి. అక్షిత రాష్ట్రస్థాయి వైజ్ఞానిక పోటీకి ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, సైన్స్ ఉపాధ్యాయుడు తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో జరిగిన జిల్లా స్థాయి ఇన్స్‌పైర్ వైజ్ఞానిక పోటీలో పాల్గొన్న తన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ ప్రాజెక్టు భాగంగా డ్రైనేజీ పైపుల లోనికి పాములు, ఎలుకలు రాకుండా ఏ విధంగా అరికట్టాలో వివరించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన అక్షితను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-సిఐ చంద్రమోహన్**

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని నెక్కొండ నూతన సీఐ చంద్రమోహన్ అన్నారు. బాధ్యతలు స్వీకరించాక సీఐ తొలిసారిగా చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. స్టేషన్లోని రికార్డు రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. అలాగే ఆటో డ్రైవర్లు వాహనదారులకు సీఐ కౌన్సిల్ నిర్వహించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పోలీస్ చట్టాలు ఎంతో కఠినంగా ఉంటాయన్నారు. అలాగే శాంతి భద్రతలపై రాజీపడే ప్రసక్తి లేదన్నారు. తొలిసారిగా స్టేషన్ వచ్చిన సిఐకి ఎస్సై ఫస్ట్ శ్రీవాస్, సిబ్బంది స్వాగతించారు.

## బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా రాధిక గుప్తా

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా హన్మకొండ జిల్లా (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ రాధికా గుప్తా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా వ్యక్తిగత కార ణాలపై సెలవుపై వెళ్లడం వలన హన్మకొండ అదనపు కలెక్టర్‌కు అదనపు బాధ్య తలు కేటాయిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా బాధ్య తలు చేపట్టిన ఇన్‌చార్జి కమి షనర్‌ను అదనపు కమిషనర్ అని సుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ఈ ఆయూబ్ అలీ, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, కృష్ణారెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్ తదితర అధికారులు కలిసి పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అం దచేసి శుభాకాంక్షలు తెలిపారు




**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకి తెలియ జేయునది ఏమనగా మా క్లయింటు ఇరుకుల్ల రాజుకుమార్, తండ్రి: రాజేందర్, నివాసము: మడికొండ గ్రామము, కాజీపేట మండలము, హన్మకొండ జిల్లా గారి ఆదేశానుసారం తెలియజేయునది ఏమనగా మా క్లయింటుకి సంబంధించిన వ్యవసాయ భూమి సర్వే నెం. 35/D, విస్తీర్ణము: 4 Ac-15 గుంటలు చెల్పూరు గ్రామ శివారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందు కలదు, కానీ పైన తెలిపిన సర్వే నెంబరు తెలంగాణ ధరణి పోర్టల్ నందు కుందూరు వెంకట రెడ్డి వగైరా, తండ్రి: శ్రీ శ్రీ అనే పేరు తప్పుగా/ అక్రమంగా నమోదు అయినది కావున ఇట్టి పేరును తొలగించి నా క్లయింటు ఇరుకుల్ల రాజు కుమార్ పేరు మీదకి మార్చుకుంటున్నాము అని తెలియ పరుస్తున్నాము. ఇట్టి విషయంపై ఎవరికైనా అభ్యంతరం ఉంటే సదరు వ్యక్తులు తమ అభిప్రాయాలను ఈ రోజు నుండి వారం రోజుల్లో తెలియ జేయగలరు.

Sd/- RAJU GUNDEGANI, Advocate, Opp: J.M.F.C. Court, Vellampelly Road, Parkal Town & Mandal, Hanumakonda Dist., Cell: 9573579912.


## విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:సిఎండి

దుగ్గొండి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంను సద్వినియోగం చేసుకోవాలని సిఎండి వరుణ్ రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల మీటర్ నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 యూనిట్లు సబ్సిడీ కోసం ఆధార్‌కార్డ్ నెంబర్, తెల్లరేషన్ కార్డ్ నెంబర్ ప్రజాపాలన ధరఖాస్తు నెంబర్, ఫోన్ నెంబర్‌ను మీటర్ రిడింగ్‌కు వచ్చినప్పుడు మీ నంబర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి వినియోగదారు మీ నెంబర్‌ను తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులు మీటర్ రిడింగ్ వచ్చినప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీధర్, ఏడి లక్ష్మణ్, ఏఈ రామకృష్ణ, డిఈ అనిల్, లైన్‌ఇన్‌స్పెక్టర్ పాషా, లైన్‌మెన్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తే వేటు తప్పదు

-కాటారం తాసీల్దార్
ఆర్.నాగరాజు
-మానేరు ఇసుక తీరంను
పరిశీలించిన తాసీల్దార్
-ఇసుక అక్రమ రవాణాకు
ట్రెంచ్‌ల ఏర్పాటే నివారణ మార్గం

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని కాటారన తాసీల్దార్ నాగరాజు హెచ్చరించారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న విషయం తెలిసిన నేపధ్యంలో సిబ్బందితో కలిసి మండలంలోని విలాసాగర్‌లో గల మానేరు నది తీరంలోగల ఇసుక ప్రాంతాలను క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. దీంతో ఇసుక అక్రమ రవాణా సాగుతున్నటుకల దృష్టికి వచ్చినట్లు తాసీల్దార్ తెలిపారు. రోజుకు వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని దీంతో భూగర్భ జల వనరులు అడుగంటిపోతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలంలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటించిన నేపథ్యంలో ఓడపతులు మాపోలాలు ఇసుక రవాణా మూలంగా దెబ్బతింటున్నాయని ప్రజాక్షేత్రంలో మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన ధాఖాలాలు ఉన్నాయి. అయినను కూడా అందరూ ముసుగు కప్పి యధేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగించడం పట్ల జనం జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో ఇలాంటి అక్రమ దందాలు కొనసాగడం కొనసమెరుపు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అక్రమ ఇసుక దందాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అయినను కూడా శుక్రవారం బాహటంగా హుందాతనంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా కొనసాగింది. దీంతో సదరు తాసీల్దార్ హుటాహుటిన మానేరు ఇసుక తీరంకు సిబ్బందితో చేరుకొని నిలువరించే ప్రయత్నం చేశారు. కానీ అర్ధరాత్రి వేళల్లో సుమారు 10లారీలల్లో ఇసుక అక్రమ రవాణా మానేరులో మిషనరీలతో సాగుతుందని స్థానిక ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. ఇంతా యధేచ్ఛగా రవాణా సాగుతుంటే అధికారులకు మామూళ్ల ఇస్తూ అందినకాడికి సొమ్మును దండుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఏదిఏమైనా కానీ ప్రకృతి సహజ వనరులైన ఇసుకను అక్రమంగా హరించుకొని పోతుంటే మిన్నకుండాల్సి న అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకోకుండా గమ్మున ఉండడంపై అనేక ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టకపోతే ఇసుక నియంత్రణకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని పలువురు తెలుపకనే తెలుపుతున్నారు.

## కాటారం వార్త

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

-పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసీ

మల్హర్‌రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డితో కలిసి మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు మంజూరైన 34కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం అదిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన వారంతా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కోసం కృషి చేయాలి

-ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు

మల్హర్‌రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి మలహర్ రావు మాట్లాడుతూ..నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న లింగ వివక్షత, బాల్య వివాహాలు, పోషకాహార లోపం వంటి అంశాలను రూపుమాపడానికి కృషి చేయాలని, అదేవిధంగా బాలికలు ఆపద, అత్యవసర సమయాలలో 1098, 181నెంబర్‌లకు ఫోన్ చేసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ మల్కా భాస్కర రావు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

-పిచ్చి మొక్కలను దోజర్‌తో తొలగిపంపు

మహాముత్తారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మహాముత్తారం నుండి కోణంపేట వరకు గల రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను దోజర్‌తో తొలగించినట్లు పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈసందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను చెత్తా చెదరాన్ని తొలగింపజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో శుక్రవారం సాయంత్రం మంథని రోడ్డు వైపున కాటారం సిఐ ఈ.నాగర్జున రావు నేతృత్వంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహన డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు వాహన నిబంధనలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల రాకపోకలు కొనసాగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో స్థానిక పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

-అర్హులైన అబ్దిదారుల వివరాల సేకరణ

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి, కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ధన్వాడ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించారు. అందుకు సంబంధించిన వారి నుండి వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రత్యేక పారిశుద్ధన కార్యక్రమాల్లో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించి, పారిశుద్ధన య నిర్వహణపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కరుణాకర్, ఈర్నాల ఉమాదేవి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కాటారన వైటీసీ కేంద్రంలో గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ సహకారంతో వివిధ రంగాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కాటారం వైటీసీ ఇంచార్జ్ బొడ్డు రాజబాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ అనంతరం రూ.10,000ల నుండి 15,000ల వరకు జీతంతో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు శిక్షణలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ విజ్ఞానం, పర్సనాలిటీ డెవలప్మెంట్ మొదలగున స్కిల్స్, వారేహౌజ్ అసోసియేట్స్, నెట్‌వర్క్ టెక్నీషియన్ మొదలగు కోర్సులను నేర్పించడం జరుగుతుందని తెలిపారు. 2నెలల శిక్షణలో భాగంగా రెండు జతల మట్టలు, ఘ ఉచిత భోజనం, వసతి పుస్తకాలు అందించనున్నట్లు లైఫ్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ శివ, కాటారన వైటీసీ ఇంచార్జ్ బొడ్డు రాజబాబు తెలిపారు. పూర్తి వివరాలకు 9949614348, 9704350634 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలి



బచ్చన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీలో గత ఇరవై సంవత్సరాల నుంచి పార్టీకోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఉనికి కోసం పాటుపడే నిజమైన కార్యకర్తలను గుర్తించి రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అన్ని ఆలోచించి నిజమైన కార్యకర్తలకు, రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయి పదవులు గత అసెంబ్లీ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడి అధిక మెజార్టీ తీసుకొచ్చిన మండ లాల ను, గ్రామాలను గుర్తించి గౌరవమైన పదవులలో స్థానం కల్పించాలని కోరారు.

## పీవీ నరసింహారావు చిత్రపటానికి క్షీరాభిషేకం

తరిగొప్పుల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :

ఆర్థిక సంస్కరణలకు పునాదివేసి దేశాన్ని సుస్థిరం చేసిన మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మాచారి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పీవీ నరసింహారావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం రామబ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన దేశ సేవలను గుర్తించి వారికి భారతరత్న పురస్కారంతో గౌరవించిన ప్రధాని నరేంద్రమోడీకి యావత్ తెలంగాణ ప్రజల తరుపున ధన్య వాదాలు తెలియచేశారు. బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండ ప్రసాద్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడేల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కొన్నెరాజు, బెల్లం రమేష్ పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావుకు బీజేపీ పట్టం

- మోదీ చొరవతో
భారతరత్న అవార్డు
-బీజేపీ జిల్లా అధ్యక్షులు
గంట రవికుమార్



*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :* దివంగత మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ.నరసింహారావును కాంగ్రెస్‌పార్టీ విస్మరించినా ఆయన సేవలను గుర్తించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ప్రకటించి సమున్నత స్థానం కల్పించిందని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా శుక్రవారం పీవీ నరసింహారావు జన్మస్థలం వారి స్మారక మందిరం, నర్సంపేట నియోజకవర్గంలోని లక్నేపల్లి గ్రామంలో రవికుమార్ ఆధ్వర్యంలో పీవీ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ క్లిష్టపరిస్థితిలో ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అభివృద్ధి దిశగా నడిపించిన మహనీయుడు పీవీ అని కొనియాడారు.కానీ కాంగ్రెస్‌పార్టీ ఏనాడు ఆయన సేవలను గుర్తించలేదని ఆరోపించారు. ఆయన చనిపోతే కనీసం ఆయన కోసం ఢిల్లీలో స్మృతివనం కూడా నిర్మించలేదని మండిపడ్డారు. ఆయన చనిపోయిన సమయంలో కూడా కాంగ్రెస్ అధిష్ఠానం సరైన రీతిలో స్పందించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ నేడు కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం మన తెలంగాణ బిడ్డకు అత్యున్నత పురస్కారం ఇచ్చి గౌరవించడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వడ్డపల్లి నరసింహారాములు, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, రాణాప్రతాప్‌రెడ్డి, నల్లబెల్లి సుదర్శన్, బుసాని సుదర్శన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన వరంగల్ జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్

*ప్రభాతవార్త-కరీమాబాద్:* భారత మాజీ ప్రధాని,తెలుగు బిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించింది.అలాగే మరో మాజీ ప్రధాని చరణ్‌సింగ్,హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు సైతం భారత రత్న ప్రకటించారు.ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.కాగా ఇటీవల ఎల్‌కే.అద్వానీ, కర్పూరి ఠాకూర్‌కు కూడా కేంద్రం భారత అత్యున్నత పురస్కారం ప్రకటించింది.తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తూ హర్షం వ్యక్తపరుస్తూ భారత ప్రభుత్వానికి ఉమ్మడి వరంగల్ జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ చొల్లేటి కిరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం లీడర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :*




జిల్లాలో మార్చిలో నిర్వహించబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్‌కు సంబంధించిన టీం లీడర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వరంగల్ ఉర్సు హంటర్‌రోడ్డులోని తాళ్లపద్మావతి పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ఏవిధంగా నిర్వహించాలో తెలియపరిచారు. ఇందుకు గాను జిల్లాలో 50వెరిఫికేషన్ టీంలను నియమించడం జరిగిందని, ఒక్కో టీం నందు ఒక హెచ్ఎం, ఒక లాంగ్వేజ్ టీచర్, ఒక నాన్‌లాంగ్వేజ్ టీచర్ ఉంటారని తెలిపారు. డీసీఈబీ సెక్రటరీ జి.కృష్ణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు ఎన్.విజయకుమార్, సిహెచ్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు గంప అశోక్, రిసోర్స్ పర్సన్ బండారి రమేష్, టీం లీడర్స్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొండికుంటలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణం అద్భుతం

*అశ్వాపురం,ఫిబ్రవరి09,(ప్రభాతవార్త).* మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణం అద్భుతంగా వుందని ప్రవాస భారతీయులు మొండికుంట వాసులు కందిమళ్ళ సత్యనారాయణరెడ్డి జాలె సుధాకర్‌రెడ్డి ప్రశంసించారు.అమెరికాలో స్థిరపడిన వారు శుక్రవారం స్వగ్రామం వచ్చిన సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణం పనులను పరిశీలించారు.మీ(ప్రవాస భారతీయుల)సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయనిర్మాణ కమిటి సభ్యులు తెలిపారు.ఆలయ నిర్మాణానికి గతంలోనే సత్యనారాయణరెడ్డి 10లక్షల రూపాయలు, సుధాకర్‌రెడ్డి 5లక్షల రూపాయలు విరాళం అందజేశారు.చాలా యేండ్ల తర్వాత గ్రామంలో అద్భుతమైన ఆలయ నిర్మాణం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్దికి తమ తోడ్పాటు ఎల్లవేళలా వుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకమిటి సభ్యులు ఎన్నారైలను ఘనంగా సన్మానించారు. మాజీసర్పంచ్ ఆలయనిర్మాణ కమిటి చైర్మన్ మర్రి మల్లారెడ్డి మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ మాజీ ఎంపీటీసీ కొల్లు మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి ఎడ్ల ప్రతాపరెడ్డి కాసరబాద శ్రీను వసంతరావు పాటి మన్మధరెడ్డి పాటి వెంకటరెడ్డి తోట రాములు వెంగళ బిక్షంరెడ్డి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు పని చేయాలి

సిసి రోడ్ల నిర్మాణానికి రూ.1.93 కోట్ల
ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు
ఎంపిపి గుమ్మడి గాంధీ

*పినపాక, ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త*
మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గాంధీ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులు, అధికారులకు చదివి వినిపించారు. తహసీల్దార్ వీరభద్రప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. అదేవిధంగా విద్య, వైద్య, వెలుగు, అటవీశాఖ, ఆర్టీసీ తమ శాఖల ప్రగతి నివేదికలు అందజేశారు. పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రెనాల్డ్ మాట్లాడుతూ మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల్లో 36 సిసిరోడ్లకు సంబంధించి రూ.కోటి 93 లక్షల ఈజీఎస్ నిధులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ పంచాయతీల ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీల్లో వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గతంలో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే కొనసాగించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తినా అధికారులు పరిష్కరించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వచ్చి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు కాయం శేఖర్, చింతపంటి సత్యం, గొంది శిరోమణి, దొడ్డ తిరుపతమ్మ, ఎంపిడిఓ చంద్రశేఖర్, మిషన్ భగీరథ ఏఈ విజయకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ రెనాల్డ్, ఎంఈఓ వీరస్వామి, ఏపిఎం జ్యోతి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదిలో నూరుశాతం ఫలితాలు సాధించాలి

డిఈఓ వెంకటేశ్వర చారి

*పినపాక, ఫిబ్రవరి 09, (ప్రభాతవార్త*



పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరుశాతం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి సూచించారు. మండలంలో శుక్రవారం ఆయన జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా పర్యటించారు. జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థులకు సంబంధించి వార్షిక ప్రణాళిక వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులను కలిసి వారి సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి ప్రగతి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వార్షిక ప్రణాళికలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన బిజెపి నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్

*ప్రభాతవార్త-కరీమాబాద్:*



వరంగల్‌లోని కరీమాబాద్ ప్రాంతానికి చెందిన బిజెపి కార్యకర్త చామకూరి వికాస్‌కి గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి సంబంధిత వైద్యులతో వారి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు బిజెపి నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ధైర్యం చెప్పారు.వారితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని దర్శనం అనంతరం అయోధ్య నుండి బయలుదేరిన రామభక్తులు

-హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు రావు పద్మ

*ప్రభాతవార్త-సుబేదారి:* శుక్రవారం సాయంత్రం అయోధ్యలోని రాముని దర్శనం అనంతరం సోలార్పూర్ నుండి కాజీపేటకు ఆస్తా స్పెషల్ ట్రైన్ ద్వారా రామభక్తులు అందరూ తమ యొక్క గమ్యస్థానాలకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుండి బయలుదేరిన రామభక్తులందరూ జైశ్రీరామ్ నినాదాలతో తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించారు.అయోధ్యలో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ అన్ని సౌకర్యాలు సమకూర్చినందుకు ప్రయాణికుల తరపున హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండలం అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, రజిని కుమార్, రాకేష్ కుమార్ పాల్గొన్నారు.



# కరాటే శిక్షణతో ఆరోగ్యానికి దోహదపడే ప్రగతి బాటలు

**మేడారం, ప్రభాతవార్త :**

యోగా శిక్షణ వలెనే కరాటే శిక్షణ కూడా ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుంది. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు కరాటేను నేర్చుకున్నట్లయితే ఆరోగ్యంగా ఎదుగుతున్నారు. ఈ క్రమంలోనే సూటోకాన్ కరాటే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పాఠశాలల విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నారు. ఈ క్రమంలోనే పాయం సురేష్ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అంతటా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి అభివృద్ధి దశకు అడుగులు వేస్తున్నారు. ఈ నెల 11న రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఇన్స్‌పెక్టర్ చందా హనుమంతరావు తెలిపారు. శుక్రవారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. బంగారు పథకాలు పొందిన విద్యార్థులతో మాట్లాడారు. ఈ స్కూల్ విద్యార్థులకు కరాటేలో బంగారు, వెండి పథకాలు రావడం, ఈ పాఠశాల పేరును రాష్ట్రంలోనే కీర్తి ప్రతిష్టలు వచ్చాయన్నారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహించనున్నట్లు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడారం ఇంగ్లీష్ మీడియం గురుకులం హెడ్మాస్టర్ చింతా సరోజన, డిప్యూటీ వార్డెన్, అలెం అశ్విని, ఉపాధ్యాయులు కబ్బాక శ్రావణ్, మంజుల, శ్రవంతి, సమ్మయ్య, శ్రీనివాస్, పీఈడీ గడ్డం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# లబ్ధిదారుల వివరాలు పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలి

### .ఆర్‌డివో బి చెన్నయ్య

**త్రిపురారం,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేయనున్న మహాలక్ష్మి,గృహజ్యోతి పథకాలకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదు పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఆర్‌డివో బి. చెన్నయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో సాగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్ కుమార్‌తో కలిసి ప్రత్యేక యాప్ నమోదులపై సమీక్షించారు. రెండు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజా పాలనలో అందిన ధరఖాస్తులలోని సమాచారాన్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. అవసరమైతే అదనపు లాగిన్‌లను తీసుకొని యుద్ధ ప్రాతిపధికన సత్వరమే సమగ్ర సమాచారంతో పూర్తి చేయాలన్నారు.మహాలక్ష్మి పథకం కింద రూ.500 లకే గ్యాస్ సరఫరాలో ప్రజా పాలనలో స్వీకరించిన ధరఖాస్తులలో అస్పష్టమైన ,అసంపూర్తి సమాచారం ఉందని, గ్యాస్ కంపెనీ ఏజెన్సీలవారిగా లబ్ధిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిదంగా గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు విద్యుత్ శాఖ సిబ్బందికి సర్వీస్ నెంబర్‌వారిగా వినియోగదారుడు ఆధార్,రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ తదితర వివరాలను అందజేయాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల,ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ,నాయబ్ తహసీల్దార్ గారె సైదులు, ఎంపిడివో ధూపాటి భిక్షం రాజు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.

# డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

డ్రైవరు ్ల వాహనాలు నడిపేటపుడు సరైన జాగ్రత్తలు తీసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని జిల్లా అదనపు ఎస్‌పి ఎం.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం 35వ జాతీయ రహదారుల భ ద్రతా వారోత్స వాల సందర్భంగా పట్టణంలోని పిఎస్‌టి లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో అందరు లారీ డ్రైవర్లతో రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర ్వహించి మాట్లాడుతూ వాహనాలు నడిపే లారీ డ్రైవర్లు ఏమరుపాటుగా ఉంటే రోడ్లమీద అనేక ప్రమాదాలు జరిగి ప్రాణహాని జరిగే అవ కాశం ఉందన్నారు. మద్యం, ఇతర మత్తు పదార్థాలకు లారీ డ్రైవర్లు దూరంగా ఉండాలని కోరారు. ప్రతి డ్రైవర్ విధిగా లైసెన్ ్స కలిగి ఉండాలని వృత్తిలో నిబద్ధత పాటించడంతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు పలు సూచనలుచేయడంతోపాటు ట్రాఫిక్ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమ ంలో కోదాడ డిఎస్‌పి ప్రకాశ్, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, హుజూర్‌నగర్ ఎస్‌ఐ, పోలీస్ సిబ్బంది, 100మంది పైగా డ్రైవర్లు పాల్గొన్నారు.



# పున్నంరాజు సిపిఎం పార్టీకి చేసిన కృషి మరువలేనిది

### - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రజా పోరాటాల ముద్దుబిడ ్డ కోలాహలం పున్నంరాజు సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ మండల కార్య దర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో దివంగత కామ్రేడ్ కోలాహలం పున్నంరాజు 36వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ మఠంపల్లి, హుజూర్‌నగర్ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం ఆయన చేసిన పోరాటాలు ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడు మరువరన్నారు. యాతవాకిళ్ల గ్రామంలో పార్టీని రక్షించడంలో పున్నంరాజు నిర్వహించిన కృషి గొప్పదన్నారు. శత్రువుల దాడుల్లో వీరమరణం పొందారని, వారి ఆశయాలు సాధించేంత వరకు పోరాటాలు చేస్తామని అన్నారు. అమర వీరులు చేసిన త్యాగాలు, బలిదానాలు నేటి యువత ఆదర్శంగా తీసుకొని సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, శాఖ కార్యదర్శిమాడూరి నర్సింహాచారి, శాఖ సభ్యులు తంగెళ్ల గోపరాజు, వెంగల్‌రెడి ్డ నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీను, కట్ట చినగోపాల్‌రావు, కుక్కడపు స్వామి,శాఖమూరి శశికళ, పోలెబోయిన సురేష్, సైదమ్మ, వెంకటమ్మ, బిందు, చిట్టెమ్మ, బొల్లేపల్లి ్ల సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.



ములుగు వార్త

# చెరువు నీరు వృధా

**నూతనకల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన రామ సముద్రం చెరువు నీటిని గుర్తు తెలియని వ్యక్తులు గత రెండు రోజుల నుండి తూము తెరవడంతో నీరు వృధా అవుతుంది. దీనితో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని , పంటలకు సరిపడా నీరు అందక ఇబ్బందులు పడాల్సివస్తుందని సమీప రైతులు ఆంధోళన చెందుతున్నారు. సంబందిత అధికారులు వెంటనే తూమును మూయించి చెరువు నీటి వృధాను అరికట్టాలని పలువురు రైతులు అధికారులను కోరుతున్నారు.


# దేవాలయ ధర్మకర్తల కొరకు 18వ తేదిలోపు దరఖాస్తులు ఇవ్వాలి

**మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

మండలంలోని రేవూరు శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గల శ్రీవేణుగోపాలస్వామి, శ్రీసిద్ధలింగేశ్వరస్వామి, శ్రీఆంజనేయసా ్వమి, శ్రీరంగస్వామి దేవాలయాలకు భక్తి శ్రద్ధకలవారు, ధర్మకర్తల బాధ్యతలను ఆశించేవారు ఈ నె ల 18వ తేదిలోపు దేవాదాయ ధర్మాదాయశాఖ నల్లగొండ కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. పవిత్రమైన దేవాలయాలకు ధర్మకర్తల బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలిగేవారు వెంటనే దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, అర్చకులు, భక్తులు పాల్గొ న్నారు.

# హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడినందున హర్షం వ్యక్తం చేసినా మిత్రులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



హైకోర్టు ప్రముఖ న్యాయవాది, హుజూర్‌నగర్ ప్రాంతనివాసి, మా చిరకాల మిత్రులు, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడినందున పల్లె నాగేశ్వరరావును ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, ఆయన మిత్రబృందం హైద్రాబాద్ కోర్టులో కలిసి నాగేశ్వరరావును శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడు, హుజూర్‌నగర్ ప్రాంతవాసి హైకోర్టు పబి ్లక్ ప్రాసిక్యూటర్‌గా నియమించబడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో చంద్రశేఖర్, వి.విజయ్‌కుమార్‌యాదవ్, ఎండి.షరీఫ్‌బాయ్, అడ ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 500కి మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరి మహేష్, నంగునూరి రాజా, మార్త సంతోష్ కుమార్, పులిగిల్ల శ్రీనివాసులు, పునునాల గోవింద్, పునునాల సాయికుమార్, గుడాల శేఖర్, శశి కుమార్; ఇమ్మడి శ్రీనివాసులు, పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి కృష్ణమూర్తి, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్త జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, పుల్లూరు శ్రీను, బుడుమ సత్యనారాయణ, బెజగం నాగభూషణం, ఇమ్మడి నర్సిములు, రాజపేట



మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.

## పి.వి.కి భారతరత్న రావడం దేశానికే గర్వం

బొప్పరదండి ప్రభాతవార్త:

స్వర్గీయ మాజీ ప్రధాని పి.వి. నర్సింహారావుకు ప్రతిష్టాత్మకమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దేశానికే గర్వంగా ఉందని మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ మెంబర్ కార్యదర్శి ఇప్పనపల్లి సాం బయ్య అన్నారు. పి.వి. నర్సి ంహరావు మన దేశానికి 1991 నుండి 1996 వరకు ప్రధానిగా పనిచేశారని ఆయన బహుబాష కోవి దుదు రచయిత భారత ఆర్థిక వ్యవ స్థలో విప్లవత్మకమైన సంస్కరణాలకు బీజం వేసిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు.

## వెంకేపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించండి

### ...ములకలపల్లి రాములు

నూతనకల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని వెంకేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు,మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. ఆర్టీసి అధికారులు వెంటనే స్పందించి బస్సు ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం క్యాంపియన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు గ్రామాలలో పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఉపాధిహామీ చట్టం ద్వారా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వేసవిలో రోజుకు 600ల రూపాయల వేతనం చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం,రైతు సంఘం నాయకులు తణుకునూరి ఉప్పలయ్య, బత్తుల జనార్ధన్, దూదిగం ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కల్లేపల్లి భాస్కర్, రామ్మూర్తి, ఉబ్బని వీరయ్య, అంజేపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి ప్రభాతవార్త:



మెడికల్ కాలేజ్ తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోతు భాస్కర్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంజూరైన కాలేజీను యాదాద్రిలోనే నిర్వహించాలని, వెనకబడిన ప్రాంతం నుండి విద్యార్థులకు మెడికల్ విద్య చదివించి డాక్టర్లుగా చూడాలని గత ప్రభుత్వం చేస్తుంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నియోజకవర్గానికి ఈ మెడికల్ కాలేజీని తరలించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కోసం నిరుద్యోగుల కోసం మంచి విద్యను అందించి డాక్టర్లు చేయాలన్న కృషితో గత ప్రభుత్వం చేస్తుంటే ఈ ప్రభుత్వం ఈ ప్రాంత వాసులను నిరుద్యోగులుగా ఉంచాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, నాయకులు బంగారు ఆచారి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశాన్ని సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతుంది. ఆక్స్ఫాం నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన మగ్గిపోతున్నారని, 2024 ఏప్రిల్‌లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు నాయకులు గడ్డమీది నరసింహ, పెయింటర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు మేడిపల్లి రాజు, సంతోష్ గౌడ్, కోశాధికారి శ్రీశైలం, సిఐటియు నాయకులు శ్రీనివాస్, ఇన్నోస్ నరేష్, భారత్ మనీ, హుస్సేన్ బాబు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎంకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్‌రావు


నూతనకల్,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా చేపట్టిన గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయాలని ఏఐఎంకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏఐఎంకెఎంఎస్,ఐఎఫ్‌టియు జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించినా, పేదలు తదితరుల బ్యాంకు ఖాతాలలో రూ.15 లక్షలు జమ చేస్తున్నప్పటికీ దశాబ్ద కాలంగా సాగుతున్న బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రాథమిక సమస్యలు పరిష్కరించకపోగా ఇచ్చిన వాగ్దానాలకు ద్రోహం చేస్తుందని ఆరోపించారు.గత పదేళ్లలో అచ్చేదిన్, మెరుస్తున్న భారత దేశం, అనే చర్చ వాస్తవాల వెలుగులో జోక్‌గా మారిందని అన్నారు. శ్రామిక ప్రజల వేతనాలు 20శాతం పడిపోయాయని, ధరల పెరుగుదల అధికంగా ఉందన్నారు.కార్మిక వేతనాలు తగ్గించే సాధనంగా ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో కాంట్రాక్ట్, ఐట్‌సోర్సింగ్ ఉద్యోగాలు చేయడం ఆనవాయితీగా మారిందన్నారు.బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకండా కార్మికవర్గం ఒకే గొంతుకతో లేవాలని ఇందులో భాగంగా ఈ నెల 16న పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామల్ల నవీన్, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పెద్దింటి రంగారెడినడ, నాగేశ్వర్‌రావు, దేశోజు మధు, దశరథ, మైబెల్లి, శివ, శ్రీను, నర్సి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల వినతి

రాజాపేట, ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కమిటీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా శుక్రవారం కలిసిన రాజాపేట కాంగ్రెస్ నాయకులు సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట మండల సమస్యల గురించి వివరిస్తూ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గౌటె లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి నాకిర్తి రాజిరెడ్డి, అంకతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన సామాజికవేత్త జెల్ల పరమేష్

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజికవేత్త జెల్ల పరమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన బందారపు నవీన్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వలిగొండ రాజాపేట మండల నాయకులు పరమేష్‌ను అభినందించారు.

## పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సర్వీసు ఏర్పాటు

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండలం చల్లూరు సమీపంలోని యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు వచ్చే భక్తులకు పొట్టిమర్రి నుండి ఉచిత ఆటో సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు తెలుపుతూ ఈనెల 21వ తేదీన సారలమ్మ గద్దపైకి ఊరేగింపుగా రానుందని, 22వ తేదీన సమ్మక్క గద్దపైకి రానుందని, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ఎలాంటి టికెట్లు లేకుండానే ఉచితంగా అమ్మవార్ల దర్శనం కల్పిస్తున్నట్లు వారు చెప్పారు. జాతరలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు.

# నర్సంపేట రియల్ డమాల్..!

**మొదటి పేజి తరువాయి :**

రియల్ఎస్టేట్ వ్యాపారం కుదేలు కావడానికి ప్రధాన కారణం ప్లాట్ల ధరలు ఆకాశాన్ని అంటడమే కారణం. దీంతో నర్సంపేటలో రియల్ఎస్టేట్ రంగానికి గట్టు పరిస్థితి ఎదురైందని చెప్పవచ్చు. వరంగల్, హైదరాబాద్ వంటి గ్రేటర్ నగరాలకు మించి రియల్ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్ల ధరలు పెంచడంతో సామాన్య మానవులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు ఒకే చోట నాలుగు నుంచి ఐదు ఎకరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసి అన్ని అనుమతులు తీసుకున్నామంటూ ప్లాట్లు చేసి విపరీతమైన ధరలు పెంచడంతో ఎవరు ప్లాట్లు కొనడానికి ముందుకు రావడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే దినదినా భివృద్ధి చెందుతున్న నర్సంపేటలో రియల్ఎస్టేట్ వ్యాపారం కూడా ఎంతో జోరుగా సాగింది. ఒకప్పుడు గజానికి రూపాయలు వెయ్యి, రూపాయలు రెండు వేలు ధర ఉంటే నేడు గజానికి రూ. 20వేల పైన్నే ఉండ టంతో ప్లాట్లు కొనడానికి ఎవరు సాహించడం లేదు. వెంచర్లు వేసిన వారు కోట్లకు పడగలెత్తినప్పటికి ప్రస్తుతం ఆరు నెలల నుంచి ఈ వ్యాపారం పూర్తిగా డీలా పడి



పోయింది. ప్రధానంగా నర్సంపేట చుట్టుపక్కల గల వరంగల్‌లో నెక్కొండ రోడ్డు మహబూబాబాద్ రోడ్డు, మల్లంపల్లి రోడ్డు, అంగడి ఏరియాలలో ఎకరాల కొద్ది వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయించారు. ప్రస్తుతం కొంత మంది రియల్ఎస్టేట్ వ్యాపారులు కొన్ని చోట్ల వెంచర్లు చేసి అన్ని రకాల అనుమతులు పొందామని అందమైన బ్రోచర్లతో ప్రచారం చేస్తున్నప్పటికి వారు చెప్పేరేట్లకు కొనుగోలు దారులు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో ప్లాట్లు అమ్మేవారు కాని కొనే వారు కనిపించడం లేదు. ఒకప్పుడు ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు రియల్ఎస్టేట్ రంగంలోకి అడుగుపెట్టి కోట్లకు పడుగలెత్తి ఆర్థిక పరిపృష్టి సాధించారనేది వాస్తవం. వారి అధృష్టం అప్పుడు అలా ఉంటే పట్టణంలో ప్లాట్లు ఉండాలని ఆశతో గ్రామీణ ప్రాంత ప్రజలు కొనుగోలు చేసిన ప్లాట్లను అవసరానికి అమ్ముకుందామంటే కొనుగోలు చేసే వారే కరువయ్యారు. దీంతో ఎక్కడ చేసిన వెంచర్లలో అక్కడే ప్లాట్లు మిగిలిపోయి ఉంటు న్నాయి. కొంత మంది వ్యాపారస్తులు తమ వెంచర్లలోని ప్లాట్లను బాగాలుగా పంచు కుంటు న్నారు. ఒక వంతు డబ్బులు పెట్టి కొనుగోలు చేసి మూడు వంతులు రేట్లు పెంచి అమ్మడం వలన సామాన్యులు ప్లాట్లు కొనలేని పరిస్థితులు కానవస్తున్నాయి. ఇలా పట్టణంలో ఆరు నెలల నుంచి క్రయ విక్రయాలు నిలిచిపోవడంతో ఒక్కసారిగా రియల్ఎస్టేట్ వ్యాపారం పతనం అయిపోయిందని చెప్పవచ్చు.

# కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**- పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో**

*జనగామ టౌన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో రెండవవిడత ఇంటర్మీ డియట్ ప్రాక్టికల్ పరీక్షలు నాల్గవరోజైన శుక్రవారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వ హించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీ లించారు. జిల్లాలో మంగళవారం నుంచి రెండవ విడత ఫిబ్రవరి 6నుంచి 10వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా,



విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 219మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 217మంది విద్యార్థులు హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 37మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 35మంది విద్యార్థులు హాజరుకాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నాం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 170మంది కాగా, 165మంది విద్యార్థులు హాజరు కాగా 5గురు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 29మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28మంది హాజరు కాగా, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్ నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

# పీవీ నరసింహారావుకు బిజెపి పట్టం

*నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞులు, బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావును కాంగ్రెస్ పార్టీ విస్మరించినా, ఆయన సేవల్ని గుర్తించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు ప్రకటించి సమున్నతన స్థానం కల్పించిందని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా శుక్రవారం సివి నరసింమారావు జన్మస్థలం వారి స్మారక మందిరం, లక్నేపల్లి గ్రామంలో రవికుమార్ ఆధ్వర్యంలో పివి విగ్రహానికి పూలమాల వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమర్ మాట్లాడుతూ పివి భారత రత్నకు ఎంపికవడం దేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ దేశ క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అభివృద్ధి దిశగా నడిపించిన మహానీయుడు పివి అని కొనియాడారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఆయన సేవల్ని గుర్తించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వడ్డపల్లి



నరసింహరాములు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ యువ నాయకుడు రాణా ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, శక్తి కేంద్ర ఇన్చార్జి బుసాని సుదర్శన్, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ముతినేని వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మినుముల రాజు, గోల్యానాయక్, వీరన్న, జుర్రు రాజు, బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*నెక్కొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

నెక్కొండ మండలం హరిచంద్ తండాకి చెందిన సొసైటీ డైరెక్టర్ తేజావత్ గోపి నాయక్ తండ్రి తేజావత్ అమ్రు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా అతని మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం స్వగృ హామునకు వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరా మర్శించారు. పరామర్శలో ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ మారం రాము, సంగని సూరయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య,



గుంటుక సోమయ్య, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో భారీగా సిఐల బదిలీలు

*మహబూబాబాద్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో భారీగా సిఐల బదిలీలు శుక్రవారం జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బదిలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిబి మహబూబాబాద్‌గా పనిచేస్తున్న పి. బాలాజీ వరప్రసాద్ మహబూబాబాద్ టౌన్ పిఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ. చంద్రమౌళి సిసిఎస్ నుండి గూడూరు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. కె. ఫణిదర్ గూడూరు సర్కిల్ నుండి తొర్రూరు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. వై. సత్యనారాయణ తొర్రూరు సర్కిల్ నుండి డిసిబి మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. ఎల్. మంగిలాల్ సిఎస్‌బి-1 రామగుండం నుండి మహబూబాబాద్ రూరల్ సర్కిల్‌కు బదిలీపై వచ్చారు. బి. రమేష్ మహబూబాబాద్ రూరల్ నుండి డిసిఆర్‌బి మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. సిహెచ్ శ్రీనివాస్ డిసిఆర్‌బి నుండి మల్టిజోన్-1కి అటాచ్ చేశారు. దెవేందర్‌ను వరంగల్ కమిషనరేట్ నుండి మరిపెడ సర్కిల్‌కు బదిలీ చేశారు. ఎల్. రాజు నుండి మరిపెడ సర్కిల్ నుండి మల్టిజోన్-1 అటాచ్ చేశారు.

## పివి నర్సింహరావుకు భారతరత్నపై హర్షం

*కురవి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త*



భారతదేశ మాజీ ప్రధాని, బహుబాషా కోవిదుడు పీవీ నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అత్యు న్నత పురస్కారం ఇవ్వడం పట్ల కురవి ఎంపిపి గుగు లోతు పద్మావతి రవినాయక్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పీవి శతజయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించి పివికి భారతరత్న ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పీవీకి ఈపురస్కారం దక్కడం యావత్ తెలంగాణ ప్రజానికానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. పీవీ కుతురు వాణిదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పిఏసిఎస్ ఛైర్మన్ గిరిపై అవిశ్వాసంకు కసరత్తు..!?

**-కసరత్తులో కాంగ్రెస్ అధిష్టానం, డైరెక్టర్‌ల అడుగులు..!**

*కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ ఛైర్మన్‌పై అవిశ్వాసం వేటు తప్పదా అన్నట్లు కాటారం మడంలంలో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్టంలోని ఆయా ప్రాంతాల్లో పిఏసిఎస్ ఛైర్మన్ గిరిపై అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ గిరిని కైవసం చేసుకుంది. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో బిఆర్ఎస్‌కు చెందిన పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్‌లు అవిశ్వాసం పెట్టి పిఏసిఎస్ పాలకవర్గాన్ని హస్తగతం చేసుకున్నారు. కాగా ఇదే తరుణంలో కాటారం మండలంలోని పిఏసిఎస్ పాలకవర్గం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏదిఏమైనా పిఏసిఎస్ ఛైర్మన్‌పై పాలకవర్గం అవిశ్వాసం పెడితే సర్వత్రా చర్చనీయాంశంగా మారనుంది.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

*తరిగొప్పుల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతోపాటు బొంతగట్టు నాగారం, బొత్తల పర్రె, మరియాపురం గ్రామాల్లో పర్య టించారు. గృహజ్యోతి మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీపై గ్యాస్ అందించ డానికి అధికారులు చేస్తున్న నమోదు కసరత్తు ప్రక్రియ, తహ సీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ మిస్బాఆలం, యాదగిరి, కార్యదర్శులు భాగ్యలక్ష్మి, మాధవి, రాజు, అంగన్‌వాడీలుపాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకే చేరే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

### -దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

హన్మకొండలోని బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంను దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకే చేరేవిధంగా మనం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. దళిత బంధు కూడా ఇచ్చేలాగా కృషి చేయాల న్నారు. పేదల గురించే ఆలోచించే ప్రభుత్వం కాదు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, చిరు వ్యాపార్లను ఇబ్బంది పెడుతుంది ఈ ప్రభుత్వం, ఇకనుండి



గుడిసే వాసుల జోలికి వెళ్లిన, చిరు వ్యాపారుల జోలికి వస్తే ఖబర్దర్ బిడ్డ ఉరుకునేది లేదు అని అన్నారు. తప్పుడు కేసులు పెట్టి మా కార్యకర్తలను వేధించడం జరుగుంది, కార్యకర్తల జోలికి వస్తే ఊరి కునేది లేదు అని హెచ్చరించారు. మనకు రాబోయే రోజులలో మనకు మంచి రోజులు వస్తాయ్ ఎవరు ఆధేర్యపడకండని అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు పాటు పడుతుంది, త్వరలోనే ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతారని అన్నారు. దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ వినయ్ భాస్కర్ అంటే ప్రజల పట్ల వినయం, శత్రువుల పట్ల భాస్కరుడు అని అన్నారు. ఒక పోరాటాన్ని స్వంతం చేసుకున్న కండువా గులాబీ కండువా అన్నారు. జై తెలంగాణ నినాదంతో మా శ్వాస అని



ప్రకటించిన పార్టీ తెలంగాణ పార్టీ అన్నారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

జిల్లాలో చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలుపై సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ డీఎఫ్ఎ శివరాం ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనపథకం అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ కులవృత్తులను లాభదాయకంగా మార్చడం, కులవృత్తి చేతివృత్తిదారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈపథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, రేషన్‌కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్ లింక్ అయిన



మొబైల్ ఫోన్ నంబర్ జతచేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఈడీ కార్యాలయంలోని కామన్ సర్వీస్ సెంటర్స్ వెబ్‌సైట్ నందు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నరసింహామూర్తి, జిల్లా పంచాయతీ అధికారి కల్ప. డీఆర్‌డీవో సంపత్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిని పుష్పలత, పీఎం విశ్వకర్మ యోజన సెంట్రల్ గవర్నమెంట్ డొమెన్ ఎక్స్పర్ట్స్ రాజేశ్వరరావు, శ్రీధర్, పెద్దూరి రాజు, సంబంధిత 18రకాల చేతివృత్తిదారులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా వ్యవహరించాలి

### -జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు సత్వరన్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అట్రాసిటి కేసుల పురోగతిపై వరంగల్, నర్సంపేట, మామునూరు, వర్ధన్నపేట డివిజన్‌ల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని, క్షేత్రస్థాయిలో అట్రాసిటి అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రతినెలా తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్‌డే నిర్వహించేలా చూడాలని, ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్‌హెచ్‌వోలు హాజరు కావాలని కలెక్టర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్‌శాఖ తరుపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిల్లాలోని వరంగల్ డివిజన్‌పరిధిలో పది, నర్సంపేటలో 3, మామునూరులో 11, వర్ధన్నపేట డివిజన్ పరిధిలో



2కేసులు వివిధ విచారణ దశలో ఉన్నాయని, ఎస్సీ,ఎస్టీలపై దాడులు జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి పరిహారంగా బాధితులకు 25వేలు చెల్లించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఛార్జీ షీటు దాఖలు అయ్యాక 50శాతం, కేసు పూర్తయ్యాక మిగతా మొత్తం చెల్లించేలా చూడాలన్నారు. అదేవిధంగా కులధ్రువీకరణ పత్రాల విషయంలో సాను కూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాల విషయంలో సంబంధిత డీఎస్సీడీవో ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తామన్నారు. సమీక్షలో జిడబ్ల్యుఎంసీ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, సీపీవో జీవరత్నం, డీడబ్ల్యుఓ శారద, ఎస్‌హెచ్‌వోలు జె.గోపి, క్రాంతికుమార్, పవన్‌కుమార్, మల్లయ్య, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్నస్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, భూక్యహుస్సేన్ పాల్గొన్నారు.

# యూనివర్శిటీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచకపోతే ఈనెల 16నుంచి సమ్మె

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

యూనివర్శిటీ ఉద్యోగ కార్మికులకు గత ఆరు సంవత్సరాలుగా వేతనాలు పెంచడంలో యూనివర్శిటీ అధికారులు, ప్రభుత్వం నాన్చివేత ధోరణి అవలంభిస్తుందని, దీని మూలంగా 507మందికిపైగా దినసరి లంచం క్యాజువల్ ఫుడ్ వర్కర్లు ఉద్యోగులు వేతనాలు పెరగక కుటుంబ పోషణ భారంగా మారి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురొనకంటున్నారని సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తీవ్రంగా విమర్శించారు. అధికారుల వైఖరిని నిరసిస్తూ రాబోయే కాలంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చ రించారు. కనీస వేతనాలు అమలు చేయాలని పనిభద్రత కల్పించాలని ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మెనోటీసును శుక్రవారం రిజిస్ట్రార్ చార్యా పి.మల్లారెడ్డికి అందచేశారు. కార్యక్రమంలో ఆకుతోట రామచందర్, దేశిని రవికుమార్, మొగిలిరాజేందర్, మధు సంగాల రాజు, ఎస్.శ్రీనివాస్, శోభ తదితరులు పాల్గొన్నారు.






# టీ.పి.టీ.ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి రమేష్

నడికూడ,ప్రభాతవార్త:



టీపిటీఎఫ్ ఆద్వర్యంలో ఖమ్మంలో జరిగే మహాసభకు విజయవంతం చేయాలని నడికూడ మండలంలోని వివిధ పాఠశాలలను రాష్ట్ర ఉపాద్యాక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ సందర్శించి ఉపాద్యాయులను కోరారు. ప్రభుత్వ విద్యారంగం నిరాదరణకు గురైనదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభల్లో సమకాలిన రాజకీయ ఆర్థిక అంశాలపై మరియు అంతరాలు లేని విద్య కోసం చర్చించడం జరుగుతుందని అన్నారు. కావున ఉపాద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో పాఠశాలలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# కామర్స్ విభాగంలో జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కామర్స్ అండ్ బిజినెస్



మేనేజ్మెంట్ విభాగంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆర్థికసహకారంతో ఫిన్టెక్ విప్లవం-డిజిటల్ యుగంలో ఆర్థిక సేవలను పునర్‌నిర్మించడం అంశంపై మార్చి 27, 28న రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహించడానికి కేయూ వీసీ ప్రొ.తాటికొండ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జి.హనుమంతు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.రాజు, సెమినార్ డైరెక్టర్ మాదాసి కనకయ్య, అధ్యాపకులు సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సురేష్, డా.సునీత, డా.శ్రీవాస్తవ, డా.శ్రీనివాస్, డా.రజని, డా.సురేష్, డా.కాలూరి సోమశేఖర్, డా.ఎం.గిరిప్రసాద్, కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ సరళదేవి, పీఆర్వో ఆదిరెడ్డి, అధ్యాపకులు డా.చిర్ర రాజు, డా.ఫిరోజ్‌పాషా, డా.టి.శేషు, డా.భాస్కర్, డా.పి.రమేష్, డా.మామిడి లింగయ్య, డా.ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌ఎం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి

### -16న ఏఐటీయుసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ఎస్‌హెచ్‌ఎం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ జిల్లాకేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని వైద్యాధికారులకు ఏఐటీయుసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఎన్‌హెచ్‌ఎం ఆల్‌క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి.యాకూబ్, ఏఐటీయుసీ జిల్లా సమితి సుమలత, స్టాఫ్‌నర్సులు సుమలత, అర్చన, సుష్మ, కళ్యాణి, అర్బన్‌హెల్త్ సెంటర్ ఏఎన్‌ఎంలు విజయలక్ష్మి, జయలక్ష్మి, విజయ శ్రీలత, శారద, పెనీస, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

# పర్యవేక్షణలేక దెబ్బతిన్న కాలువలు

**- నత్తనడకతో సాగుతున్న కెనాల్ పనులు**

**- అధికారుల అవగాహన లోపంతో ఆగిన కాల్వల మరమ్మతులు**

*రఘునాథపల్లి, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ కింద ఉన్న రైట్ మెయిన్ కెనాల్ పనులను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం మండలంలోని పడమటిగూడెం, కంచనపల్లి, శ్రీమన్నారాయణపురం కాలువ పనులను పరిశీలించారు. అందులో భాగంగా దిగువ భూములకు నీరు సరఫరా అయ్యే మార్గాల గురించి అధికారులతో ఆరాతీశారు. మండలంలోని గ్రామాలకు నీటిసౌకర్యం కల్పించడానికి చేపట్టాల్సి న చర్యలపై అధికారులతో ఆయన మాట్లాడారు. కాల్వల మీదుగా తానే స్వయంగా పర్యటించి కాల్వల పక్కన ఉన్న చెట్లను పొదలను, తొలగించాలన్నారు. పర్యవేక్షణ లేక కాల్వలో చెట్లు ముళ్ల పొదలు పెరిగాయన్నారు. చాలా చోట్ల సిమెంట్ లైన్ కూలిందన్నారు. కాలువ పనులు నత్తనడకన సాగడంపై సిబ్బందిని కడియం శ్రీహరి మందలించారు. సాగునీటికి ఇబ్బంది కాకుండా, కాల్వల మరమ్మతులకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఇదిలా ఉండగా శ్రీమన్నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే కాలువ పనులను పరిశీలించే క్రమంలో గుత్తేదారు కాలువలో పేరుకొని పోయిన ఇసుకను హిటాచి సహాయంతో తీస్తూ టిప్పర్లతో రాత్రికి రాత్రి ప్రైవేటుకు తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నాడని, గ్రామ అవసరాలకు మాత్రం ఒక ట్రాక్టర్ ఇసుకను మాత్రం తెచ్చుకోవడానికి అనుమతి ఇవ్వడం లేదని గ్రామస్తులు అధికారుల ముందే ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే గుత్తేదారు తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామ అవసరాలకు ఇసుకను తీసుకోవడానికి అభ్యంతరం ఏమిటని ఎమ్మెల్యే కడియం ప్రశ్నించగా ఇబ్బందేమీ లేదని అధికారులు, గుత్తేదారు చెప్పడంతో గ్రామ అవసరాలకు మాత్రమే ఇసుకను వినియోగించాలని ఎమ్మెల్యే గ్రామస్తులతో చెప్పారు. ఇసుకను అక్రమంగా ఎవరైనా తరలించినట్లయితే సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పదిహేను రోజుల్లో కాలువ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, జిల్ల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గొరిగెరవి, మద్దపల్లి సునీత, తిప్పారపు రమ్య, ఏదునూరి గట్టేశం, చెంచురమేష్, ఆరూరి శ్రీనివాస్, మడికంటి మధు, లోనె శ్రావణ్, తాజా మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టీడీఎస్, టీసీఎస్‌పై అవగాహన సదస్సు

*జనగామ టౌన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*



వ్యాపారస్తులు తన వ్యాపారంలో ఎప్పుడు టీడీఎస్ టాక్స్ విధించబడుతుందో దానిని సకాలంలో చెల్లించి ఫెనాల్టీలు, వడ్డీల నుంచి ఉపశమనం పొందాలని ఇన్కమ్ టాక్స్ అధికారులు ప్రమోద్‌కుమార్ సింగ్, పీజేవీ లక్ష్మీ తెలియచేశారు. జనగామ పట్టణంలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన ఇన్కమ్ టాక్స్ టీడీఎస్, టీసీఎస్ అవగాహన కార్యక్రమం జనగామ చాంబర్ ఆఫ్ కామర్స్, కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ టీడీఎస్ హైదరాబాద్ వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో వ్యాపారస్తులందరికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఇన్కమ్ టాక్స్ అధికారులు ప్రమోద్‌కుమార్ సింగ్, పీజేవీ లక్ష్మీ హాజరై ఇన్కమ్ టాక్స్ టీడీఎస్ గురించి వ్యాపారస్తులకు అర్థమయ్యే విధంగా వారికి వివరించారు. వ్యాపారస్తులు తన వ్యాపారంలో ఎప్పుడు టీడీఎస్ టాక్స్ విధించబడుతుందో ఆ టాక్స్‌ను సకాలంలో చెల్లించి ఫెనాల్టీలు, వడ్డీల నుంచి ఉపశమనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, స్థానిక ఇన్కమ్ టాక్స్ ఆడిటర్ బుస్సా సిద్దేశ్వరరావు, ఛాంబర్ ప్రతినిధులు పజ్జూరి జయహరి, ద్వారకాదాస్ బజాజ్, రామిని రాజేశ్వర్, కానుగంటి ముత్తయ్య, పెద్ది వెంకటనారాయణగౌడ్, యాంసాని శ్రీనివాస్, దోర్నాల వెంకటేశ్వర్లు, దేవరాజ్ చకినాల, దేవేందర్‌రెడ్డి, నిమ్మతి శ్రీనివాస్‌రెడ్డి, బుద్ధరమేష్, కత్తుల రాజిరెడ్డి, నాగబండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయు టీఎస్ లక్ష్యం

**-జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయు టీఎస్ లక్ష్యం అని జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీఆర్‌టీయుటీఎస్ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక పీఆర్‌టీయు టీఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈసందర్భంగా పీఆర్‌టీయు సంఘానికి విశిష్ట సేవలు అందించిన విశ్రాంత ఉపాధ్యాయులను జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయు టీఎస్ సంఘం గత 52సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని, ప్రస్తుతం మనం అనుభవిస్తున్న సౌకర్యాలు, పీఆర్‌టీయు కృషి ఫలితమేనని, పీఆర్‌టీయు సంఘం ఎప్పుడూ ఉపాధ్యాయుల పక్షమే వహిస్తుందన్నారు. అనంతరం యం.భాగ్యవతి, ఎన్.మహేందర్‌రెడ్డి, పి.హరిబాబు, ఎస్.విఠల్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, నారాయణ, అబ్దుల్ హఫీజ్ లను జిల్లా శాఖ సన్మానించారు. పసునూరి సోమరాజు, బి.సంతోష ్‌కుమార్, ఇ.సంతోష్‌కుమార్, బి.శ్రీనివాస్, ఎండి.జలీల్, అంబటి అంజయ్య, వాంకుడోతు బీకోజి, ఐత నరసింహులు, సుడి సత్యనారాయణ, బి.పరిపూర్ణచారి, అనిల్, గడ్డం చంద్రమౌళి, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## లింగాలఘణపురం ఎంఈవోపై ఆర్‌జేడీ శాఖాపరమైన చర్యలు

*లింగాలఘణపురం, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుడి సెలవు మంజూరులో అవకతవకలకు పాల్పడిన లింగాలఘణపురం ఎంఈవోపై ఆర్‌జేడీ హైదరాబాద్ శాఖపరమైన చర్యలు తీసుకున్నారని జనగామ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, వి.దివాకర్‌రెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాల నెల్లుట్లలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న కుమారస్వామి సర్వీసు రిజిష్టర్‌లో 38రోజుల హాఫ్ పే లీవును 88రోజుల హాఫ్ పే లీవుగా మార్చి తన పరిధికి మించి ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా 156రోజుల లీవును ఒకేసారి మంజూరు చేయడమే కాకుండా అదే ఉపాధ్యాయుడు బడికి రాని రోజుల్లో హాజరు పట్టికలో నమోదైన సీఎల్స్‌పై సంతకాలు చేసినా ఎంఈవో పట్టించుకోలేదన్నారు. ఈవిషయమై డీటీఎఫ్ జనగామ జిల్లా కమిటీ ప్రాతినిథ్యం మేరకు విచారణ జరిపి ఎంఈవోపై ఆర్‌జేడీ రెండు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు.

## సీపీని కలిసిన సీఐ శ్రీనివాస్ యాదవ్

*రఘునాథపల్లి, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన బదిలీలో భాగంగా జనగామ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను కలిసి పూలమొక్కను అందచేశారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజాయితీతో విధులు నిర్వహిస్తు న్యాయం జరుగుతుందనే భరోసాను బాధితులకు కల్పిస్తూ ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.

## రాబోయే ఎన్నికలపై దిశానిర్దేశం చేసిన ఝాన్సీరాజేందర్‌రెడ్డి

*పాలకుర్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గం అంటే రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నియోజకవర్గం అని, ఇది నా గెలుపు కాదు మీ అందరి గెలుపు అని, రాబోయే ఎన్నికల్లో మన సత్తాచాటాలని, పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ ఓట్లతో రెట్టింపు చేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల ముఖ్యనాయకులతో కలిసి రాబోయే ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. గంగు కృష్ణమూర్తి చక్రాల రఘు, సత్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కుమారస్వామి, కమ్మగాని నాగన్న, గాదెపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

*బచ్చన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని దబ్బగుంటపల్లి, కొన్నె, రామచంద్రాపూర్ గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని మండల సమన్వయ కమిటీ నాయకులు తెలిపారు. దబ్బగుంటపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా రోడ్ల శ్రీనివాస్‌రెడినడ, ఉపాధ్యక్షులుగా నీలం సిద్దులు, ప్రధాన కార్యదర్శిగా అనుప నరసింహులు, యూత్ అధ్యక్షునిగా అనుప నరేష్, మహిళా అధ్యక్షురాలుగా నల్లగోని కవితను ఎన్నుకున్నారు. రామచంద్రాపురం గ్రామశాఖ అధ్యక్షునిగా నర్మెట అంజనేయులు, ఉపాధ్యక్షులు మోకు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలుగా శాడ గొండ స్వాతిరెడ్డి, కొన్నె గ్రామ యూత్ అధ్యక్షునిగా ఉమ్మెంతల సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా యాట నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు అశోక్, మహిళా అధ్యక్షురాలుగా కొప్పురపు సంతోషినిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ సమితి కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, నిడిగొండ శ్రీనివాస్,జంగిటి విద్యానాథ్, నూకల బాల్‌రెడ్డి, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, ఎండి.మసూద్, మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, రామిని మధు, బండకింది హరిబాబు, బందారం క్రాంతికుమార్, గార్లపాటి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు జంగిడి నరేష్, చెరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంగడి సంతలో భూమిపూజ చేసిన జడ్పీటీసీ

*పాలకుర్తి, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో జరిగిన గ్రామసభలో హామీ మేరకు అంగడి సంతలో జడ్పీ నిధులతో మంజూరైన రూ.5లక్షల 90వేలతో మరుగుదొడ్ల నిర్మాణానికి శుక్రవారం జడ్పీఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, మండలపార్టీ ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కె.కరుణాకర్‌రెడినడ, ఎంపీటీసీ పుష్పలీల, ఎండి.సర్వర్‌ఖాన్, కె.రమేష్,కమ్మగాని నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ కరపత్రిక ఆవిష్కరణ

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు ఏఐటీయుసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మండల స్టాకిస్ట్ పాయింటు ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ఫిబ్రవరి 16వ దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత బంద్ కరపత్రం ఆవిష్కరణ చేయగా మాట్లాడుతూ జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు మరియు కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించిన ఈ ఉద్యమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసమే కేంద్ర బిజెపి కార్పొరేట్ ప్రభుత్వం మతతత్వ విధానాలను ప్రతిఘటించుదాం మోడీ




ప్రభుత్వం వైఫల్యాలపై ఛార్జ్ షీట్ ప్రకటిద్దాం గ్రామ గ్రామాన రైతులు వ్యవసాయ కార్మికులు లక్షలాదిమందిగా తరలిరావాలని ప్రతి కార్మికుడు తోటి కార్మికులకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను వివరిస్తూ మన హక్కులను మనం సాధించుకోవాలని పిలుపునిస్తూ రైతు పండించిన గిట్టుబాటు ధర లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని అన్నారు. అధిక ధరలతో కార్మికుడి జీవనోపాధి కష్టాలలోనే కూడుకుపోతున్న పరిస్థితి ఈ రోజు వరకు అలాగే ఉంది అన్నారు. నాలుగు చట్టాలుగా మార్చిన 44 కోడులను తిరిగి తీసుకోవ్వుకోవాలి, గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన మోసాలను గుర్తించి ప్రజలు గద్దె దింపిన విధంగా బుద్ది చెప్పారో అదేవిధంగా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కపెల్లి రమేష్, కావడి మల్లయ్య, సతీష్, కిషోర్, మహేందర్, రవి, చొప్పరి కుమారస్వామి, వీరస్వామి, గొర్రె కుమారస్వామి, కార్మికులు పాల్గొన్నారు.




## పీవీకి భారతరత్నపై నర్సంపేట ప్రజల హర్షం

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించడంపై నర్సంపేట నియోజకవర్గ ప్రజలతో పాటు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎంతో హర్షం వ్యక్తం చేశారు. పీవీ నర్సింహారావు మండలంలోని తన అమ్మమ్మ గ్రామమైన లక్నెపల్లిలో రత్నాబాయి- సీతారామారావు దంపతులకు 1921 జూన్ 28న జన్మించారు. 1952లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పీవీ ఈ దేశానికి ప్రధాన మంత్రి కావడం ఎంతో గొప్పవిషయమని లక్నెపల్లి గ్రామంలో పుట్టిన బిడ్డ దేశానికి ప్రధాని అయి నేడు అత్యంత గౌరవాన్ని అందుకోవడం పలువురు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముద్దుబిడ్డ బహుభాషా కోవిదుడు పీవీకి భారతరత్న అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. నర్సంపేట నియోజకవర్గం లక్నెపెల్లి గ్రామంలో పుట్టిన అపర మేధావిని తెలంగాణ ప్రభుత్వం ఎంతో గౌరవించిందని ఆయన దశాబ్ది ఉత్సవాలు జరిపిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పీవీ నర్సింహారావుకు తాను కోరానని నేడు ఈ అవార్డు రావడం నర్సంపేట ప్రజల అదృష్టంగా భావించవచ్చన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఈ నెల 16న దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. బందుకు సంబందించిన కర పత్రాలు వాల్‌పోస్టర్లను మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం స్థానికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలు అసంఘటిత కార్మికుల పట్ల కేంద్రానికి చిత్తశుద్ది లేదన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలకు బినామీగా మారారన్నారు. ఇలాంటి మోసపూరిత కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకోసం చేపట్టే సమ్మెలో అందరు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. రామస్వామి, మల్లయ్య, సాంబయ్య, స్వామి, నర్సయ్య, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో లబ్దిదారుల ఎంపిక పరిశీలన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక పరిశీలనను అధికారులు శుక్రవారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు పథకాల అమల్లో భాగంగా గ్యాస్ కనెక్షన్ల లబ్దిదారుల పరిశీలన కొనసాగించారు. ఈ మేరకు ఎంపివో శ్రీధర్‌రాజు మండలంలోని ఖాదర్‌పేట, ఎల్లాయిగూడెం గ్రామాలను పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పత్రాలను తీసుకొని ఆయా గ్రామాలకు వెళ్లారు. గ్యాస్ కనెక్షన్ల కోసం వారి యొక్క దరఖాస్తులను అందుకు సంబందించిన వివరాలు, ఆధారాలు పరిశీలించి నమోదు చేసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు వీరన్న, అవినాష్ తదితరులు ఉన్నారు.

## తునికాకు టెండర్లను వెంటనే పిలవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

నర్సంపేట రేంజ్ పరిధిలోని మండలాల్లో తునికాకు సేకరణ కొరకు టెండర్లను వెంటనే పిలవాలని న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్‌కి అఖిలభారత రైతు కూలీ సంఘం మరియు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లోని నర్సంపేట నల్లబెల్లి, ఖానాపురం మండలాలతో పాటు రెడ్లవాడ తదితర గ్రామాలలో గత సంవత్సరం తునికాకు టెండర్లు పిలువనందువల్ల వేసవికాలంలో గిరిజన పేదలకు ఉపాధి దెబ్బతిన్నదని వారన్నారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కూడా ఆగిపోయిందని కావున వెంటనే టెండర్లు పిలవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఆకు సేకరించిన వ్యవసాయ కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బులు కూడా చెల్లించలేదని వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి ప్రతాపరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, డివిజన్ కార్యదర్శి జక్కుల తిరుపతి మరియు బుర్ర వీరస్వామి, కొంపల్లి సాంబయ్య, బిగిని రవి తదితరులు పాల్గొన్నారు.




## జయముఖిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫార్మసి ప్రెస్టేరిజియల్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి పోటీలను ప్రారంభించారు. మొత్తం ఈ టోర్నమెంట్‌లో 20 ఫార్మసి కళాశాలల జట్లు పాల్గొన్నాయన్నారు. విద్యార్థులు చదువలతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు, ప్రొఫెసర్లు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల ఏవో శంకర్‌రెడ్డి, కమల్‌యాదవ్, డాక్టర్ శ్యామ్‌సుందర్, డాక్టర్ శ్రీధర్‌బాబు, కోఆర్డినేటర్, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ క్షేత్రాలను ప్రాంతీయ వ్యవసాయ

# పరిశోధన కేంద్రాలను సందర్శించిన వరంగల్ శాస్త్రవేత్తలు

ఖానాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ఖానాపురం మండల పరిధిలో ఉన్న వ్యవసాయ క్షేత్రాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తలు డా. జి. వీరన్న, డా. బి. సతీష్ చంద్ర, డా. డి. వీరన్న, అశ్విని మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్, రాజ్ కుమార్ సందర్శించారు. మండలంలోని తుంగబంధం మరియు ఖానాపూర్ పరిధిలోని వరి పొలాలను సందర్శించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో యాసంగి వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఉల్లికోడు(గొట్టాలు) ఆశించినట్లు గుర్తించడం జరిగింది. మొగి పురుగు నివారణకు నాట్లు వేసిన 15-20రోజులు లోపు ఉన్న పొలాల్లో గుళికలు కార్బోఫ్యూరాన్ 3జీ ఎకరానికి 10కిలోలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జీ కిలోలు లేదా క్లోరాన్ ట్రనిలిప్రోల్ 0.4జీ4



కిలోలు, లింగకర్షన బుట్టలు ఎకరానికి 4 మరియు తీపవు ఎరలను అమర్చుకోవాలి. ఉల్లి కోడు నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 10కిలోలు లేదా ఫిప్రోనిల్ 0.3జీ గుళికలు ఏకరానికి 6 కిలోల చల్లాలి. చౌడు సమస్య ఉన్న పొల్లాల్లో రెండోవ దఫాగా పై పాటుగా యూరియాతో పాటు 100గ్రా. కార్బోండిజమ్ మన్‌కోజెబ్ మిశ్రమాన్ని చల్లుకోవాలి మరియు పొలాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి మరియు యూరియాను అధిక మోతాదులో వాబకూడదని సూచించారు. నీరు నిల్వ ఉండి పాకుడు ఉన్న పొలాల్లో వేరుకుల్లు మరియు కింది ఆకులు ఎండి పాయినటు గమినించడం జరిగింది. నివారణకు 10కిలోల యూరియాలో 150గ్రా, స్ట్రెంటిన్ను కలిపి చల్లుకోవాలని సూచించారు. పొలాల్లో జింక్ లోప సవరణకు2గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. ఈ క్షేత్ర ప్రదర్శనలో రైతులు బొప్పిడి పుర్ణచందర్, ఎడ్ల వాసుదేవరెడ్డి, పరుమారి సుబ్బారావు, తోట సతీష్, పోనుగోటి యుగంధర్ పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీల్లో జయముఖి విద్యార్థి ప్రతిభ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జక్కు గణేష్ రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటుకున్నారని కళాశాల ప్రొఫెసర్ జానకి, యాజమాన్యం శంకర్‌రెడ్డిలు తెలిపారు. హన్మకొండలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థి పాల్గొనడం జరిగిందన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచాడన్నారు. ఈ మేరకు కళాశాలలో విద్యార్థిని శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఇలానే రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో సైతం లక్ష్యాన్ని చేరుకోవాలని తాము కోరుకుంటున్నామన్నారు. ఫిజికల్ డైరెక్టర్ వెంగల్‌రావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## మహిళా రోస్టర్ విధానం రద్దును ఖండించండి

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



ఉద్యోగ నియామకాల్లో మహిళ రోస్టర్ విధానాన్ని రద్దుచేయడం సరియైన చర్యకాదని దీనిని మహిళా ఉద్యోగులు ఖండించాలని భారతీయ జనతాపార్టి జిల్లా నాయకురాలు గుండెబోయిన నాగమణి కోరారు. శుక్రవారం మండల పరిధి సీతంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమే మాట్లాడుతు మహిళా సాధికారత కాంగ్రెస్‌పార్టితోనే సాధ్యమని గొప్పలు చెప్పుకుంటు రోస్టర్ విధానం రద్దుచేసి మహిళలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగ నియామకాల్లో హరిజంటల్ విధానం అమలుకు అనుమతిస్తు రాష్ట్రప్రభుత్వం జీఓ జారిచేయడాన్ని ఆమే ఖండించారు. పాతవిధానంలో మహిళలకు ముందుగానే 33శాతం రిజర్వేషన్ రోస్టర్‌పాయింట్ల ద్వారా కల్పించేవారన్నారు. ఈవిధానంలో మెరిట్ కలిగిన మహిళలను కూడ 33శాతం లోనే భర్తి చేస్తారని దీనిమూలంగా మహిళా ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం స్పందించి ఉత్తర్వ్యాలను ఉపసంహరించుకొని పాతవిధానాన్నే కొనసాగించి మహిళా ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఎడలా మహిళా ఉద్యోగులు, మహిళా విద్యావంతులు స్పందించాలని సూచించారు.

## ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



కాంగ్రెస్‌పార్టి రాష్ట్రనాయకులు తంబూరి దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక కాంగ్రెస్‌పార్టి కార్యాలయంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సి లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని మాజిఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, మాజిసర్పంచ్, నాయకులతో కలిసి జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజిసర్పంచ్ బాదావత్ రవి, సొసైటి డైరక్టర్ ఆడెపు వెంకటేశ్వర్లు, బాణోత్ హథీరాం, కుమార్, రాజుహరినాయక్, , జగదీష్, గుగులోత్ బాబురావు, రోశయ్య, కోలకుమార్‌గౌడ్, తదితరులున్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



సంతు సేవాలాల్ మహరాజ్ 279వ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా ఘనంగా నిర్వహించాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సంతుసేవాలాల్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరుతు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వాతిబిందుకు వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు జయంతి నిర్వహణకు తగిన బడ్జెట్‌ను కెటాయించాలని కోరారు. జయంతి ఫిబ్రవరి15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలన్నారు. జిల్లా నాయకులు రామచంద్రు, తదితరులున్నారు.

## గార్ల రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు కృషి చేయాలి

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



గార్ల రైల్వేస్టేషన్‌లో శాతావాహన, ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలతో పాటు స్టేషన్‌లోని ప్రదాన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాజ్యసభ, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, కేంద్రరైల్వే మంత్రికి ప్రయాణికుల కమిటి లేఖ రాసి కోరినట్లు పెర్కోన్నారు. స్టేషన్‌లో 1వ, 2వ ప్లాట్‌ఫాంలను అదనంగా పెంచాలని, డిస్‌ప్లే బోర్డులు, స్టేషన్ అప్‌గ్రేడ్ సౌకర్యం కల్పించాలని కోరారు. స్టేషనన సమస్యల దృష్ట్యా కోరిక మేరకు వద్దిరాజు రవిచంద్ర స్వయాన స్టేషన్ పరిశీలించి షెడ్‌నిర్మాణం గావించారు. ప్రయాణికుల కమిటి హామీ మేరకు కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారని, ఎంపితో పాటు మాజీఎమ్మెల్యే చంద్రావతి, జిల్లా రాజకీయ ప్రముఖులు పట్టాభిరెడ్డి, రైల్వేబోర్డు నాయకులు గుర్రం రాము, తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఎంపి మాళోత్ కవితకు కూడ వినతిపత్రం అందించారు.

## విద్యారంగానికి 30శాతం నిధులు కెటాయించాలి

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30శాతం నిధులు కెటాయించి అభివృద్ధికి పూనుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగం లోకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతప్రభుత్వ హయాంలో ప్రవేటు కార్పోరేట్ విద్యాసంస్థలకు ఒట్టాసు పలుకుతు విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలోనైనా సరియైన బడ్జెట్ కెటాయించి ప్రభుత్వ పాఠశాలల అభున్నతికి పాటుపడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కోట్లరూపాయల ఫాజురియాంబరన్స మెంట్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని కోరారు.

## టిపిటిఎఫ్ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలి

*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త*

టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. శుక్రవారం మహాసభల విజయవంతానికై ఎం.ఆర్.సి కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11,12వ తేదీలలో ఖమ్మంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిపిటిఎఫ్ ద్వితీయ మహాసభలకు జిల్లా నుండి కార్యకర్తలు, సభ్యులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బాలాష్టి రమేష్, సువర్ణ, కొమిరె ఉప్పలయ్య, చీకటి ఉపేందర్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనం విద్యాసాగర్, గుండ్ల విజయ్‌కుమార్, ఎస్.కె మీరా, ఆర్.ప్రవీణ్‌కుమార్, సంగ శ్రీనివాస్, విజయ్‌రాజ్, రాజు, గోవర్ధన్, యాకయ్య, మధు, అనిత, వనజ, కవిత, మంజుభార్గవి, హరిణి, జయశ్రీ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



## టిజిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా హరినాయక్

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన భూక్య హరినాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైయారు. జిల్లా కేంద్రంలోని జగన్నాదం భవన్‌లో గురువారం జరిగిన టిజిఎస్ విస్తృతస్థాయి సమావేశంలో గిరిజన సంఘంలో ప్రజాసమస్యలపై అనేక ఉద్యమాలు చేస్తు గిరిజన హక్కుల కోసం అనేక పోరాటు చేసినందుకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికైన హరినాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఐటిడిఏను వెంటనే ఏర్పాటు చేయాలని, గిరిజనులకు 10శాతం రిజర్వేషనులు ఇవ్వాలని, తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించాలని, పోడుసాగుదారులందరికి పోడుభూపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా సంఘంలో పనిచేస్తు నిబంధ నలకు అనుగుణంగా పార్టి పిలుపు మేరకు భాగస్వాములై తనవంతు కృషి చేశానన్నారు. నాపైనమ్మకం ఉంచి బాధ్యతలు అప్పచెప్పినందుకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు, గిరిజన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికపట్ల గిరిజన సంఘం మండల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, ప్రముఖులు హర్షవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## మహబూబాబాద్‌లో భారీగా ఎస్సైల బదిలీలు

*మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీగా ఎస్సైల బదిలీలు జరిగాయి.గూడూరు ఎస్సైగా ఉన్న రాణాప్రతాప్ మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. కొత్తగూడ ఎస్సై నగేష్ గూడూరు ఎస్సైగా బదిలీ అయ్యారు. గంగారం ఎస్సైగా ఉన్న దిలీప్ కొత్తగూడ ఎస్సైగా బదిలీ అయ్యారు. విఆర్ మహబూబాబాద్‌గా ఉన్న రవికుమార్ నర్సింహులపేట ఎస్సైగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ డిఎస్‌బి ఎస్సైగా ఉన్న కరుణాకర్ దంతాలపల్లి ఎస్సైగా బదిలీ అయ్యారు. డోర్నకల్ ఎస్సైగా ఉన్న ఝాన్సీ పెద్దవంగర ఎస్సైగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా ఉన్న దిపిక మహబూబా బాద్ రూరల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్‌టౌన్ ఎస్సైగా ఉన్న విజయ్‌రామ్ సీరోలు ఎస్సైగా బదిలీ అయ్యారు. మరిపెడ ఎస్సైగా ఉన్న జీనత్ గార్ల ఎస్సైగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ డిఎస్‌బి ఎస్సైగా ఉన్న తాహెర్‌బాబా మరిపెడ ఎస్సైగా బదిలీ అయ్యారు. డిఎస్‌బి ఎస్సైగా ఉన్న వంశీధర్ కేసముద్రం ఎస్సైగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ సిసిఎస్ ఎస్సైగా ఉన్న మహేష్ గంగారం ఎస్సైగా బదిలీ అయ్యారు.

## కేసులు పెట్టించాడన్న కక్షతోనే వెంకటరమణ హత్య

### నిందితుడు రఘు అరెస్ట్

*కోరుట్ల, ప్రభాతవార్త*

అనుమల్ల వెంకటరమణ అనే వ్యక్తి వాసాల రఘు అనే వ్యక్తిపై కేసులు పెట్టించాడన్న నేపంతో వెంకటరమణపై కక్ష పెంచుకొని హత్య చేసినట్లు కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని అర్బన్‌కాలనీలో గురువారం సాయంత్రం అనుమల్ల వెంకటరమణను హత్య చేసిన నిందితున్ని పోలీసులు అరెస్ట్ చూపారు. సీఐ వివరాల ప్రకారం అనుమల్ల వెంకటరమణ హత్యకు గురికాగా రమణ భార్య అనుమల్ల పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టి రమణను హత్య చేసిన రఘును పట్టుకున్నామన్నారు. రమణ హత్యకు కారణం మృతునికి, నిందితునికి గతంలో పాత కక్షలు ఉండడం వల్ల నిందితుడు రఘుపై గతంలో కేసులు పెట్టించాడని, మృతుడు నిందితుని కుటుంబం గురించి, నిందితుని తల్లి గురించి తప్పుగా మాట్లాడుతున్నాడని కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలోనే వెంకటరమణను కత్తితో పొడిచి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. రఘును తన ఇంటి వద్ద పట్టుకుని హత్యకు ఉపయోగించిన కత్తితో పాటూ ద్విచక్రవాహవాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## మెడికల్ కిట్లు అందజేత

*కోరుట్ల, ప్రభాతవార్త*



పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీఆర్టీయూ కోరుట్ల మండల శాఖ, ఎంఎస్‌బాడీ. కామ్ వారు సంయుక్తంగా మండలంలోని 10పాఠశాలలకు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మెడికల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరనాథరెడ్డి, బోయినిపల్లి ఆనంద్‌రావు, మండలాధ్యక్షుడు అబ్దుల్ వాజిద్, కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సర్తాజ్ అహ్మద్, మహిళా ఉపాధ్యక్షురాలు సురేఖ, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్‌టియు కృషి

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్‌టియు ఎంతగానో కృషిచేసిందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. శుక్రవారం పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు స్థాపించి నేటికి 53సంవత్సరాలు గడిచిందని ఇప్పటి వరకు అనేక ఉపాధ్యాయుల సమస్యలు తీర్చి వారి సంక్షేమానికి పాటుపడిందన్నారు. ప్రాథమిక సభ్యులే సంఘానికి బలం అన్నారు. ఉపాధ్యాకయుల సంఘానికే కాకుండా ఉద్యోగ సంఘాలకు పెద్దన్నగా ఉంటూ సమస్య



సాధనలో పిఆర్‌టియు సంఘం ముందువరుసలో ఉందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం ఆవిర్భవించిందన్నారు. నేరుగా జీతం పొందలేని పరిస్థితి నుండి సకల సౌకర్యాలు పొందేలా పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపడానికి పిఆర్‌టియు ఎంతగానో దోహదపడిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి కొరకు పనిచేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెం వెంకటరెడ్డి, రామోజినాయక్, కోట్యానాయక్, మురళి ధరస్వామి, హల్యానాయక్, ఉమాదేవి, గీత, కనకయ్య, శ్యామలాదేవి, అలీ, ప్రవీణ్, వెంకన్న, గాయత్రి, వెంకన్న, శంకర్, అశోక్, రాములు, చిట్టిబాబు, శ్రీధర్, శ్రీదేవి, సత్య శంకర్, శ్రీనివాస్, నాగేందర్‌రావు, సతీష్, సుజాత, సత్యనారాయణరెడ్డి, శ్రీధర్, కవిత, వెంకన్న, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

**-బిఎస్పి జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు**

మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

విధుల పట్ల నిర్లక్ష్యం వహించి శాఖపరమైన చర్యలకు గురై ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ గుగులోతు రవిని తక్షణమే విధుల నుండి తప్పించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన వారిపై అక్రమ కేసులను ఎత్తివేయాలని బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని బిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ గుగులోతు రవి గతంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ వద్దూరి భాగ్యలక్ష్మి పురిటినొప్పులతో కాన్పుకోసం వచ్చిన



సందర్భంగా తాను ఆపరేషన్ చేసి ఫోన్ మాట్లాడుతూ బాధితురాలికి తీవ్రమైన రక్తస్రావం అయినా పట్టించుకోకుండా ఆమె మృతికి కారణమైయ్యాడన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మాపై అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలకులు, బిఆర్‌ఎస్ నాయకులను కార్యకర్తలను వదిలేసి మిగతా 21మందిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని అట్టి కేసులను ఎత్తివేయకుండా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సదరు వైద్యాధికారిని తిరిగి అదేస్థానంలో నియమించడంపై ఆంతర్యం ఎంటో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇవన్ని పట్టించుకోకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహించే వైద్యాధికారిని ఎలా నియమాస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి సదరు వైద్యాధికారిని విధుల నుండి తప్పించి కేసులన్నింటిని ఎత్తివేయాలని లేనిపక్షంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి దశలవారిగా ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రవి, కె.రమేష్, రంజిత్, స్వామి, మధుసూదన్, రంగన్న, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని స్థానిక హైమాగార్డెన్ సొసైటి సభ్యులు జిల్లా అధనపు కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం సొసైటి ఆధ్వర్యంలో అధనపు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం హైమ గార్డెన్‌లో రోడ్లు, లైటింగ్, మిషన్ భగీరథ వాటర్ అందేలా చూడాలని ఈ



సందర్భంగా వారు కోరారు. అధనపు కలెక్టర్‌ను కలసిన వారిలో హైమాగార్డెన్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వంకాయలపాటి లెనిన్‌బాబు, ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల రాజేష్, కోశాధికారి ఎం.విశ్వనాథం, ఆళ్ల వెంకటేశ్వర్లు, సభ్యులు సి.హెచ్ జానకిరామ్, వెంకటేశ్వరయాదవ్, రాఘవేందర్‌రావు, శ్రీధర్, సంతోష్, శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న అధికారిని సస్పెండ్ చేయాలి

**-లంబాడ హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్**

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

జిల్లాలో డ్యూటీల పేరుతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న జిల్లా కార్యాలయ ఉద్యోగిని వెంటనే సస్పెండ్ చేసి వారికి అండగా ఉంటున్న డిడిని వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో, ఆశ్రమ వసతిగృహాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను విధులు సక్రమంగా నిర్వహించట్లేదనే నెపంతో నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించాడు. ఇందులో భాగంగా చిన్నగూడూరు ఆశ్రమ హాస్టల్‌లో పనిచేసే కల్పనా అనే మహిళా ఉద్యోగి ఇంతకుముందు కురవి ఆశ్రమ పాఠశాలలో ఏఎన్‌ఎంగా పనిచేసేదని ఈ క్రమంలో 34మంది ఏఎన్‌ఎంలో రిక్రూట్‌మెంట్ కాగా అక్కడ పనిచేస్తున్న కల్పన యూనియన్ అధ్యక్షురాలిగా పనిచేసేదని ఆమెను ఇబ్బందులకు గురిచేయాలని చిన్నగూడూరుకు పోస్టింగ్ ఇచ్చారని మిగిలిన వారందరికి యదావిధిగా తమ స్థానంలో పోస్టింగ్ ఇచ్చారన్నారు. జిల్లా డిడికి తాను చాలా ఇబ్బంది పడుతున్నానని జిల్లాకేంద్రంలో ప్రత్యేక హాస్టల్‌లో పోస్టు ఖాళీగా ఉందని అక్కడకు పంపిస్తే తక్కువ జీతం అయినా పనిచేసుకుంటానని తెలుపగా ఆమెను ఇబ్బంది పెట్టాలని అలెర్ట్ చేసిన పాఠశాలలోనే ఉండాలని ఖాళీగా ఉన్న పోస్టును అమ్ముకున్నారని ఆరోపించాడు. డ్యూటీల విషయంలో జిల్లా ఐటిడిఏ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి సరిగా డ్యూటీ చేయట్లేదని రాత్రింబవళ్ళ నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించాడు. ఇట్టి విషయంపై జిల్లా అధికారిని వివరణ కోరగా తూతూమంత్రంగా సమాధానం ఇచ్చారన్నారు. జిల్లా ఐటిడిఏ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీనాయక్, మండల కార్యదర్శి గుగులోతు బాలకృష్ణనాయక్ తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# గ్రామాభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

చిన్నగూడూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



మండలంలోని పగిడిపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యుల ఎన్నిక పత్రాన్ని మండల తహశీల్దారు మహబూబ్‌అలీకి, పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూపతి బాలమల్లు, గంధసిరి వెంకన్న, గుగులోతు మంగ్యానాయక్, దుండి మురళి, గంధసిరి శ్రీపాల్, దాసరి వీరన్న, గుగులోతు లక్ష్మణ్, చేగొని ఉప్పలయ్య, చెగొని రవి, బొడగం బిక్షమయ్య, గుద్రాల విజేందర్, చెగొని శ్రీకాంత్, దుండి వీరన్న, ధర్మసోత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం

కురవి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త



పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కురవి మండలశాఖ అధ్యక్షుడు సూరం భాస్కర్ పిఆర్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతూ వారి సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు రూపురెడ్డి వెంకటరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, శ్యామలాదేవి, నిరంజన్‌రెడ్డి, వెంకటేష్, మాధవచారి, శివప్రసాద్, విజయ్, వాహిద్, ఉప్పలయ్య, లక్ష్మీదుర్గ, షాహిన్, జ్యోతి, చంద్రశేఖర్, రాజేందర్, సాంబశివ, చారి, మల్లిఖర్జునరావు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

కేంద్ర బిజెపి కార్పోరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16న చేపట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో కార్మికులకు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ ఆస్తులను ధ్వంసం చేస్తూ కార్పోరేట్‌లకు అమ్మేస్తుందని, ప్రైవేటీకరణను మరింతగా పెంపొందించిందని మండిపడ్డాడు. కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. కార్పోరేట్లకు ఊడిగం చేయడానికి ప్రయత్నిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు 16న జరిగే గ్రామీణబంద్‌లో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, లింగన్న, రాజు, శంకర్, రాంబాబు, రామ్మూర్తి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘం పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు పిఆర్‌టియు మండల అధ్యక్షులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని తన చేతుల మీదుగా సంఘం జెండాను ఆవిష్కరించామని, సంఘం ఎల్లవేళల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందన్నారు. ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఉపాధ్యాయులను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డా.కె శ్రీనివాస్, బి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మరాతి సాయిలు, జిల్లా బాధ్యులు జనార్ధన్, సుధాకర్ మండల మహిళా కార్యదర్శి ధనలక్ష్మి, మండల బాధ్యులు ఫణీంద్ర, సొసైటీ కోశాధికారి సంతోష్, ఉపాధ్యాయులు స్వామి, చంద్రశేఖరరెడ్డి, వెంకటరెడ్డి, జలీల్, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ అన్నారు.



శుక్రవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపకులు శ్రీ శ్యామల యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకుని పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు వెన్నంవెంకటరెడ్డి, శ్రీ నివాస్‌రెడ్డి, ప్రసాద్, శ్రీను, వీరేందర్, మోపలి, సంధ్య, శ్వేత, సిఆర్‌పిలు శేషు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## 15న సెలవు దినంగా ప్రకటించాలి


నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఎస్టీసెల్ మండల అధ్యక్షులు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల కోకన్వీనర్ యాకుబ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....సేవాలాల్ మహారాజ్ లంబాడీల ఆరాధ్యదైవమే కాకుండా లంబాడీల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడన్నారు. లంబాడీ, బంజారాల జాతుల పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించిన శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో గిరినాయక్, చంద్రునాయక్, బిక్షానాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల కమిటీ అధ్యక్షునిగా సమ్మయ్య

పెద్దవంగర, ఫిబ్రవరి9, ప్రభాతవార్త



గౌడజన హక్కులపోరాట సమితి పెద్దవంగర మండల అధ్యక్షునిగా ఎరుకలి సమ్మయ్యగౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గౌడజన హక్కుల పోరాట సమితి కమిటీల బలోపేతంలో భాగంగా మండల కమిటీ అధ్యక్షునిగా సమ్మయ్యగౌడ్‌ను నియమిస్తూ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్‌గౌడ్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్‌గౌడ్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ మండల కమిటీ అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించినందున రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్, రాష్ట్ర, జిల్లా కమిటీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ ఆదేశాల మేరకు గౌడన్నల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం కృషిచేస్తూ పాటుపడుతానని తెలిపారు

## ఉపాధి హామీ కూలీలకు కనీసవేతనం రూ.800 ఇవ్వాలి -వ్యకాస

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల, రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పోచంపల్లి మండలం భీమన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కల్కురి బిక్షపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి రూ.800 ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు, బూరుగు బిక్షపతి, గూని మల్లేష్, సునీత, పులమ్మ, కమలమ్మ, మంజుల, హేమలత తదితరులు పాల్గొన్నారు

## వేరుశనగకు జిప్సం తప్పనిసరిగ్గా వినియోగించాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

వేరుశనగ పంటకు తప్పనిసరిగ్గా జిప్సం వాడాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని వంతడుపల గ్రామంలో వేరుశనగ పంటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ....పల్లికాయ ఘనంగా నాణ్యతగా ఉండేందుకు తప్పనసరిగా ఎకరాకి 2వందల కిలోల జిప్సంను పంటతొలిపూత సమయంలో కలుపు తీసెటప్పుడు మొక్కల మెదల్లో పడేటట్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగులు, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ భారతి సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం పారిశుద్యం పనులను పరిశీలించి అనంతరం ఆమే మాట్లాడుతూ....గ్రామంలో ప్రతిరోజు పారిశుద్య పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ....గ్రామంలో ప్రతిరోజు పారిశుద్య పనులపట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రత కోసం సిబ్బంది కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సోంమ్లా నాయక్, కారోబార్ రమేష్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిన పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. కాగ స్వయం పాలన దినోత్సవంలో చిన్నారులు డిఈఓగా భూక్య ప్రశాంత్ కుమార్, ఎంఈఓగా జాటోతు సంగీత, ఎచ్ఎంగా సంధ్య ఉపాధ్యాయులుగా స్వాతి, ఐషు, సువార్ణ, అంజలి, నికిత, ఎచ్ ఆగ్నేష్, రాంబాబు, రాకేష్‌లు తమతమ బాధ్యతలను నిర్వహించగా, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి అదనపు కలెక్టర్

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న రికార్డుల పనితీరును సక్రమంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టిప్పో అధికారులను ఆదేశించారు. గ్రామంల్లో మౌళిక వసతుల కల్పనలో బాగంగా చేపట్టిన ప్రత్యేక కార్యచరణలో బాగాంగ శుక్రవారం మండలంలోని వావిలాల పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల, పాఠశాలలోని మరుగు దొడ్లను, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, నర్సరీ, వైకుంఠధామంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి, పంచాయతీ కార్యదర్శి నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ సబ్‌జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక

నెల్లికుదురు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ఈ నెల 11న మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించబోయే కబడ్డీ క్రీడా జట్టుకు ఎంపిక చేసేందుకుగాను, మండల స్థాయిలో సబ్‌జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ మండల అసోసియేషన్ బాధ్యులు పులి రాజు, బిట్ల విజయ్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 16 నుండి 19 వరకు సూర్యపేట జిల్లా మల్లారెడ్డిగూడెంలో నిర్వహించే 33వ అంతరజిల్లా కబడ్డీ సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికకు మానుకోట జిల్లా తరుపున పాల్గొంటారన్నారు. పాల్గొనే క్రీడాకారులు బాలబాలికలు 16 సంవత్సరాల వయస్సు కలిగి, 55 కేజీల బరువు మాత్రమే కలిగి, మార్చి 20, 2008 తరువాత పుట్టినవారై ఉన్నట్లు దృవీకరణ పత్రాలు తీసుకుని రావాలని తెలిపారు.



# వేతనాలు వెంటనే చెల్లించాలి

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారి వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని గూడూరు సిహెచ్‌సిలో పని చేస్తున్న సిబ్బంది విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ వీరన్నకు శుక్రవారం వినతిపత్రం అందజేసారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న సానిటేషన్, పేషంట్‌కేర్, సెక్యూరిటీ తదితర ఉద్యోగులకు మూడు మాసాలుగా వేతనాలు చెల్లించడంలేదని, ప్రతి నెల కాంట్రాక్ట్ ఏజెన్సీలు సిబ్బందికి వేతనాలు చెల్లించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు. సంవత్సరాల తరబడిగా ఇపిఎఫ్, ఇఎస్ఐ కూడా కట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. దళారి ఏజెన్సీలను తొలిగించి ప్రభుత్వమే నేరుగా తమకు వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. ఈమేరకు



సిహెచ్‌సి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు తొలుత ఆసుపత్రి ముందు నిరసన తెలిపి ఆ తర్వాత సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి చెందిన 17 మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం

కేసముద్రం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వాలపై పిఆర్‌టియుటిఎస్ కృషి చేస్తున్నదని ఆ సంఘం మండల అధ్యక్షుడు బీరం జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసముద్రం ఎమ్మార్సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. తమది అత్యధిక ఉపాధ్యాయ సభ్యత్వం కలిగిన సంఘం అని, ఒకప్పుడు చిన్న మొక్కగా ఆవిర్భవించిన సంఘం అంచలంచెలుగా వటవృక్షంగా ఎదిగిందన్నారు. ఈ సందర్భంగా త్వరలో పదవీవిరమణ చేయనున్న ఎంఎన్‌ఓ కొత్త జగన్మోహన్‌రెడ్డి, విజయసుశీల, మడుపు రవీందర్, రాయలి కోటేశ్వర్, కస్తూరి శ్రీహరి, పగిడిపల్లి మల్లయ్య, వేల్పుల ఓదేలులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యయుడిగా అవార్డు పొందిన కొడిపాక రమేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గోపాల శ్రీధర్, రాపోలు యాకయ్య, బదారు నరేందర్, కక్కెర్ల రవీందర్, కుర్న హరినాథ్, ఉమేశ్వర్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలిరావాలి

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరగనున్న టిపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మహబూబ్‌అలీ కోరారు. ఈమేరకు శుక్రవారం గూడూరు బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ హెచ్‌ఎం భిక్షపతి, సంఘం మండల అధ్యక్షుడు సోమ రవి, శ్రీనివాస్, జగ్గయ్య, నర్సయ్య, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేరేడుచర్ల పట్టణ మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి హరిప్రసాద్‌ల కుమారుడు కందిబండ కిరణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక రాజీవ్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు విరాళంగా అందజేశారు. పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను, చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు, మహిళ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గెల్లి మహాలక్ష్మి, పట్టణ కోశాధికారి గరిణె రాధిక, వాసవిక్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వనితాక్లబ్ మాజీ కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి, గరిణె సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయురాలు కందిబండ అనసూయ, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ తదతరులు పాల్గొన్నారు.



## సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శ

కేసముద్రంరూరల్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కడారి కొమురయ్య ,బిర్రు వెంకటనర్సమ్మ కుటుంబ సభ్యులను మండలానికి చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఆయా కుటుంబాలకు 50కేజీల బియ్యంతో పాటు నెలకు సరిపడా సామాను అందజేశారు. గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసాడి బాలాజీరెడ్డి, మూల భూలోకరెడ్డి, మాజీ సర్పంచ్ నాగెల్లి జ్యోతిశ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షుడు సట్ల శ్రీను, సామల నర్సయ్య, దామరకొండ ప్రవీణ్, ఎర్రంశెట్టి అశోక్, బీరం గోపాల్‌రెడ్డి, బీరం జయపాల్‌రెడ్డి, ఎంపిటిసి రాజు, కొత్తపల్లి చంద్రయ్య, శివయ్య, రాజు, వెంకన్న, శేషయ్య, నరేష్, యర్నం శ్రీరాములు, కొమురమల్లు, సంతోష్, సారయ్య, పెళ్లి నాగరాజు, నాగెల్లి మధు, వెంకన్న, నర్సయ్య, పరుశురాములు, రవి, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

కేసముద్రంరూరల్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త




మండలంలోని తాళ్లపూసల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి కోట కనకయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో వ్యక్తిగత పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామస్థులకు సాంఘిక దురాచారాలు, మద్యం, మత్తుపదార్థాలు, గుట్కా మొదలైన వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత మద్యం మత్తులో జీవితాలు నాశనం చేసుకోవదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహైస్కూల్ ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొల్లెపెల్లిలో పోలీస్ కళాజాత

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీస్ కళాజాత నిర్వహించారు. ఈమేరకు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ కళాజాత ఏర్పాటు చేసారు. మంత్రాలు, మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, గంజాయి, గుడుంబా, గుట్కా, గేమింగ్ తదితర చెడు వ్యసనాలపై అవగాహన కలిగిస్తూ పాటలు, నృత్యాలు, డ్రామా ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరించారు. గూడూరు రెండవ ఎస్ఐ ప్రవళిక ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పలు సూచనలు, సలహాలు చేసారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ కళాజాతాలు ఏర్పాటు చేసి ప్రజలను చెడు ఆలోచనలు, చెడు మార్గాల వైపు వెళ్లకుండా చైతన్య పరచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.




## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



గూడూరుకు చెందిన ఫోటోగ్రాఫర్ మట్టెవాడ నవీన్‌చారి రెండు మాసాల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబానికి ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ రాష్ట్ర అసోసియేషన్ ద్వారా 'కుటుంబ భరోసా' కార్యక్రమం కింద ఆర్థికసాయమందించారు. ఈమేరకు శుక్రవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె హుసేన్ ఆధ్వర్యంలో నవీన్ కుటంబ సభ్యులకు రూ.1.60 లక్షల చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయినవోలు బాలచందర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం రమేష్, బొమ్మోజు వెంకన్న, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన లక్ష్మణ్, అజ్మీర వెంకట్, కోషాధికారి ప్రభాకర్‌లతో పాటు మండలానికి చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

గూడూరులో పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈమేరకు స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఊకె లక్ష్మయ్య యూనియన్ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్‌టియుటిఎస్ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి, సంఘం మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి చింత బాలయ్య, హెచ్‌ఎంలు రవికుమార్, మంగీలాల్, సునీత, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సునిల్‌నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలి

గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన గూడూరు మండలంలోని తేజావత్‌రాంసింగ్‌తండా శివారు సోమ్లాతండాకు చెందిన బోడ సునిల్‌నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని నంగారభేరి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోరిక ఈశ్వర్‌సింగ్, బానోతు నవీన్‌నాయక్‌లు కోరారు. వీరు తమ బృందంతో కలిసి శుక్రవారం సోమ్లాతండాకు వెళ్లి సునిల్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సునిల్‌నాయక్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఇల్లు, ఆర్థికసాయం అందజేస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. కనీసం ఈ ప్రభుత్వమైనా సునిల్‌నాయక్ కుటంబ పరిస్థితులను గుర్తించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. పరామర్శించిన వారిలో వీరిద్దరితో పాటు టిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఉదయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

అధికారులు పక్కా ప్రణా ళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. జిల్లాలో 204పాఠశాలల నుండి 4224మంది బాలురు, 3967మంది బాలికలు మొత్తంగా 8191మంది పదొవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని విద్యా శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సంద ర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స ల్‌టోప్పోతో కలిసి మాట్లా డుతూ గతంలో సాధించిన ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం పదొవ తరగతి ఫలితాలు మెరుగయ్యే విధంగా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థుల మానసిక పరిపక్వతను దృష్టిలో ఉంచుకొని వారిలో భయాందో ళనలు తొలగింప జేసే విధంగా వైద్యులు, సైకాలజిస్ట్ ఉపా ద్యాయులు సహ కరించా లన్నారు. రోజువారిగా ఫీడ్‌బ్యాక్ అందించాలని ఇబ్బంది లను సరిచ ేసుకుంటూ ప్రగతి సాదించా లన్నారు. అవసరమైతే విద్యార్థులతో ఒకరోజు గడిపి వారి అభిప్రా యాలను తెలుసు కోవాల న్నారు. అనం తరం ప్రత్యేక



అధికారుల సలహాలు, సూచనలు అడిగి తెలుసు కుంటూ విద్యా ర్థులకు అవసరమైనవి పాటించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సమా వేశంలో జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యా సయ్య, విద్యాశాఖ అధికారి రామా రావు, జిల్లా ప్రత్యేక అధి కారులు, మండల స్పెషల్ ఆపి సర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ఆన్‌లైన్ డేటాఎంట్రీ త్వరగా పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి పథకం ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో శుక్రవారం విస్తృతపర్యటన చేశారు. ఈసందర్భంగా జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఆర్జిదారుల దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. ఆర్జీదారుల సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఒకవేళ సమాచారం తప్పుయినట్లుయితే మొబైల్ నంబర్ ద్వారా ఆర్జిదారులతో మాట్లాడి సరైన సమాచారం తీసుకొని నమోదు చేయాలని తెలిపారు. అనంతరం చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ కనెక్షన్‌ల నమోదు వివరాలను తనిఖీ చేశారు. సంబంధిత సిబ్బందితో



ఆర్జీదారుల వివరాలను నమోదు చేయించారు. ఈ మేరకు ఆన్‌లైన్ డేటాఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, మండల ప్రత్యేక అధికారి కోర్నెలియస్, ఎంపీడీవో వేణుగోపాల్, ఎమ్మార్వో సరస్వతి, ఎంపీవో మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహాలలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలి

**-కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు,కళాశాలలు,సంక్షేమ వసతి గృమాల విద్యార్థిని,విద్యార్థుల సంక్షేమంపై ఆయా పాఠశాలలు,కళాశాలల ప్రిన్సిపాల్స్, సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండలోని జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఎస్సీ, ట్రైబల్, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కస్తూర్బా బాలకల పాఠశాలల నిర్వ హణపై సమీక్షా సమా వేశాన్ని శుక్రవారం నిర్వ హించారు.ఈ సంద ర్భంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి



గృహాల సంక్షేమ అధి కారులు, కస్తూర్బా పాఠశాలల ప్రత్యేక అధికారులతో ఈ సమావేశాన్ని నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు.ఈ సమీక్ష



సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జగరకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.గురకుల పాఠశాలలు, కళాశాలలు,వసతి గృహాల సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.వసతి గృహాల సంక్షేమ అధికారులు,గురుకుల విద్యాలయాలలో పనిచేసే సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, బీసీ వెల్ఫేర్ డిడి రామ్‌రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమకళ, మైనార్టీ వెల్ఫేర్ డిడి మేన శ్రీను, డీఈవో అబ్దుల్ హై, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీఎస్‌ఆర్డబ్ల్యూఎస్ ఆర్సీవో విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాము వద్ద ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గొదాం వద్ద ఈవీఎం మొదటి దశ తనిఖీ ప్రక్రియ శుక్రవారం కొనసాగింది.ఈవీఎంల గోదాము వద్ద ఈ ప్రక్రియ 5వ రోజు కొనసాగుతుండగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.ఈవీఎంల మొదటి దశ దనిఖీ ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాట్లను ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో తనిఖీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించి అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మొదటి దశ తనిఖీ ప్రక్రియకు సంబంధంచిన ఎంతవరకు వచ్చిందనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.గడువులోగా తనిఖీ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాజీపేట, నడికూడ, దామెర తాసీల్దార్లు, బావ్ సింగ్, నాగరాజు, జ్యోతి వరలక్ష్మి దేవి, కలెక్టరేట్‌ఏవో సత్యనారాయణ, నాయబ్ తహశీల్దారులు రామకృష్ణ, సంతోష్, శ్యామ్, విఠలేశ్వర్, వివిధ రాజకీయాల పార్టీల ప్రతి నిదులు బంక సంపత్ యాదవ్, నేహాల్,ఈసిఐఎల్ ఇంజనీర్ల బృందం, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# అసంక్రమిత వ్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**-జిల్లా వైద్యాధికారి అంబరీష**

*మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త*



అసంక్రమిత వ్యాదులన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష అన్నారు. శుక్రవారం ఎన్‌సిడి ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదేవిధంగా ఫాలోఅప్ కేసులన్ని కూడా ఆన్‌లైన్‌లోనే చేయాలని పెర్కొన్నారు. కాగా 30సంవత్సరాలు పైబడిన వారందరిని బిపి, షుగర్, హైపర్‌టెన్షన్ సంబందిత వ్యాదులను ఆన్‌లైన్‌లో ఏ విధంగా నమోదు చేయాలో డాక్టర్ సురేష్, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్‌లు జిల్లాలో ఉన్న ఏఎన్‌ఎం లకు, ఎంహెచ్‌పిలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, డిప్యూటి డిమో కె.ప్రసాద్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్ యూ నిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, పురుషోత్తం, గీత, డిపిఓ రుక్మొద్దిన్, రమేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# క్షుణ్ణంగా ఈవీఎంల మొదటిదశ తనిఖీ

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌లో ఈవీఎం యంత్రాల మొదటిదశ తనిఖీ(ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను శుక్రవారం అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో కొనసా గుతుందని అన్నారు. అలాగే క్షుణ్ణంగా ప్రతీ ఈవీఎంను పరిశీలి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మొదటి దశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో దూషించి చెప్పు చూపించిన బాల్క సుమన్‌పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నేతలు కోరారు.శుక్రవారం హన్మకొండలోని కాంగ్రెస్ భవన్లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో నేతలె తగరు జగన్మోహన్ రెడ్డి, తోట వెంకట రాజ్ కుమార్, రావుల శ్రీనివాస్ రెడ్డి, పోతరాజు రవి, మహాత్మ, బంక సరళ, అబ్బాస్ అలీ, బంక సంపత్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో నేతలు మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగానైతే పరుష పదజాలలు ఉపయోగించేవారో,ఇప్పుడు ఆయన అనుచరులు అదే దారిలో నడుస్తూ ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారని అన్నారు.ముఖ్యమంత్రి దూషించిన బాల్క సుమన్ పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వరంగల్ సిపిని కోరారు.సమావేశంలో అశోక జంక్షన్లో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

